నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 18 అక్టోబర్ 2025 19 పేజీలు


# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు






## - రేవంత్ సర్కార్ నిర్ణయం
## - స్థానిక ఎన్నికల్లో కొత్త అవకాశాలు
## - స్థానిక రాజకీయాలపై ప్రభావం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జరిగిన కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల (లోకల్ బాడీ) ఎన్నికల్లో ఒక కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ముగ్గురు పిల్లలు సంతానం ఉన్న అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొనడానికి అనర్హులుగా ఉండేవారు. అయితే, ఈ నిబంధనను రద్దు చేయడం ద్వారా వీరికి కూడా పోటీ హక్కు కల్పించడం చట్టపరంగా ఆమోదించబడింది. ఇప్పటి వరకు ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పోటీకి అర్హత లేని కారణంగా తమ రాజకీయ ప్రతిభను ప్రజా మద్దతు పొందించే అవకాశాన్ని కోల్పోయేవారు. కొత్త నిర్ణయం ప్రకారం, వారు కూడా ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. 2లో

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు..

## - బీసీల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ
## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన (మిగతా 2లో)



# సింగరేణి కార్మికులకు మరో శుభవార్త

## - ఒక్కో కార్మికుడికి లక్ష మూడు వేల రూపాయల దీపావళి బోనస్ చెల్లింపు
## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన
## - దీపావళి బోనస్ కోసం రూ.400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి
## - అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల

సూర్య, సెంటినరీ కాలనీ

దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురును తెలియజేసింది. దీపావళి బోనస్‌గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పి.ఎల్.ఆర్) స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్‌ను (మిగతా 2లో)

## పిల్లల పోషణ ఆరోగ్యంపై మహిళలు

# ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- మహిళలు ఆరోగ్యంగా ఉండాలి
- మహిళల కోసం ఉచిత ఆరోగ్య పరీక్షలు
- శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

సూర్య, గంగాధర



# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలలో విశేష స్పందనను సృష్టిస్తోంది. ముగ్గురు పిల్లలున్న ఆశావహులు కూడా ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ చట్టపరమైన మార్పు స్థానిక రాజకీయాల్లో పోటీని విస్తరింపజేస్తూ, మరింత మంది నాయకులకు ప్రజా సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది.రాజకీయ విశ్లేషకులు ప్రకారం, ఇది స్థానిక పాలనలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ దిశలో ఒక గొప్ప ముందడుగు. ఎల్లప్పుడూ పరిమితి కారణంగా రాజకీయాల్లో ప్రవేశించలేని వ్యక్తులు కూడా ఇప్పుడు పోటీకి సిద్ధమవుతున్నారు.ఈ నిర్ణయం తెలంగాణలో స్థానిక రాజకీయాల్లో గణనీయమైన మార్పును తీసుకురాగలదు. ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పోటీ చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత ప్రత్యక్ష ప్రతినిధులను ఎంచుకునే అవకాశాలు పెరుగుతాయి.




ఇది ప్రభుత్వ పాలనలో పారదర్శకత, సామూహిక నియంత్రణను పెంపొం దించడంలో సహాయ పడుతుంది. వీటితో స్థానిక ఎన్నికల్లో పోటీ విస్తృతమవడం, ప్రజా సమస్యలపై మరింత స్పందన, నూతన నాయకుల రాకతో ప్రజా సేవా దిశలో కొత్త బలాన్ని అందించగలదు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వీకరించి, స్థానిక రాజకీయాల్లో మరింత భాగస్వామ్యం కోరుతున్నారు. ముగ్గురు పిల్లలున్న కొత్త అభ్యర్థులు తమ ప్రజా సేవా ఆశయాలను అమలు చేయడానికి ప్రోత్సాహాన్ని పొందుతున్నారు. పలు రాజకీయ వర్గాలు ఈ నిర్ణయాన్ని ప్రజాస్వామ్య, సమానత్వ దిశలో ముందడుగుగా చూస్తున్నాయి. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ కొత్త మార్పు స్థానిక స్థాయిలో ప్రజల పాలనలో మరింత భాగస్వామ్యాన్ని, నూతన ప్రతిభలకు అవకాశాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక రాజకీయాల పరిపాటిని మారుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పిల్లల పోషణ ఆరోగ్యంపై మహిళలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**సూర్య గంగాధర**

పిల్లల పోషణ ఆరోగ్యం పై మహిళలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సభ నిర్వహించి మాట్లాడుతూ పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి శు క్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ బరువుకు తీసుకువస్తామని తెలిపారు.



పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు.

### మహిళలు ఆరోగ్యాంగా ఉండాలి

**- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

మహిళలు ఆరోగ్యంగా ఉండాలని వారితోనే కుటుంబ పోషణ సాధ్యమవుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమన్నారు. మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంప్రదాయ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి పీఠాధిపతి పర్యటనకు భారీ ఏర్పాట్లు

**- స్వాగతం పలికేందుకు ప్రజలందరూ తరలిరావాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడలో ఈ నెల 19, 20వ తేదీల్లో జగద్గురులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి పర్యటన ఏర్పాట్లపై వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆవరణలోని ఓపెన్ స్లాబ్ లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా లోక కళ్యాణార్థం అన్ని వర్గాలను, అన్ని పక్షాలను కలుపుకొని వెళ్ళాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర శర్మ జగద్గుర్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.రాష్ట్రంలోనే



ఎక్కడ లేని విధంగా స్వాగత ఏర్పాట్లు ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేములవాడ పట్టణంతో పాటు పరిసర మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోర్టు. జగద్గుర్ రాక కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.వేములవాడ పట్టణంలోని కుల సంఘాల నాయకులను, రాజకీయ పార్టీలు, ఆధ్యాత్మిక వేత్తలు, మహిళ సంఘాలతో చర్చించడం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కృషితో 150కోట్లతో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, 100ఏళ్లకు సరిపడేలా ఏర్పాట్లు చేసేందుకు ఆలయ నిర్మాణం ఉంటుందని స్పష్టం చేశారు.బ్రాహ్మణోత్సమూల కోరిక మేరకు శంకర మఠంలో స్వామివారి అభిషేక కార్యక్రమం ఉంటుందని, ఈ క్రమంలో శృంగేరి వేములవాడ రాక, వారి సూచనలు ఎంతో విలువైనవని ప్రస్తావించారు. 19వ తేదీ సాయంత్రం 6గంటల లోపు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దకు చేరుకొని ఘన స్వాగతం పలకాలని తెలిపారు.

## భూ భారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- దేవస్థానం భూ సేకరణ పనులను వేగవంతం చేయాలి**

**- కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య ధర్మపురి:**



అర్జీ దారులు చేసుకున్న భూ భారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం ధర్మపురి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు సమయానికి అందించాలని అన్నారు. అనంతరం రెవెన్యూ సంబంధిత రికార్డులను పరిశీలించారు. శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానం పునఃనిర్మాణం పనులకు సంబంధించిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ధర్మపురి తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు..

(మొదటి పేజీ తరువాయి)

ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందన్నారు. 18న జరిగే బందులో పెద్దపెల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొం టారని ఆయన తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డి నెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా, గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మండల శాఖ యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, మార్క సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీరాంపూర్ మార్కెట్, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు మరో శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. అలాగే సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. దీపావళి బోనస్ గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ. 1.03 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తమ్మీద 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీన (శనివారం) కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి వర్యులకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు . అలాగే ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 18 అక్టోబర్ 2025




# కోడెలను వ్యవసాయంకు వినియోగించాలి

**- ఇతర అవసరాలకు దుర్వినియోగిస్తే కఠినచర్యలు - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- రైతులకు రాజన్న కోడెల పంపిణీ**

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులకు ఉచిత కోడెల పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయాలలో స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని, భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అన్నారు.తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్య



మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నామన్నారు.రైతులకు నేరుగా కోడెలను పంపిణీ చేయడం వలన వారికి వ్యవసానికి ఉపయోగిస్తున్నారని, రైతులు కోడెలను చక్కగా చూసుకుంటూ సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.రైతులకు పంపిణీ చేసిన కోడెలను అప్పుడు అప్పుడు చెక్ చేస్తున్నామని, కోడెలను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణం చేయడం జరుగుతుందని, 40 ఎకరాల విస్తీర్ణంలో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే వారు పాలు మరిచిన తర్వాత కోడెలను అందజేయాలని సూచించారు.

## నేటి బందుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నట్లు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం బీసీ సంఘాల నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేసినట్లు తెలిపారు. అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగింది.కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగిందన్నారు.ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారన్నారు. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలనీ కోరారు.బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లును పంపితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధితో మేం ముందుకు వెళ్తున్నామని,బిజెపి నాయకులు ఆలోచన చేయాలన్నారు. ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. మరోవైపు బీసీ సంఘాల నేతలు రేపటి బందును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు, బీసీ సంఘం నాయకులు గోనె ఎల్లప్ప, చొక్కాల రాము, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,అన్ని కుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణపై ఐకేపీ సెంటర్ల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ ఎం.హరిత మహిళా సంఘాల బాధ్యులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో కేటాయించారని తెలిపారు.మహిళా సంఘాల బాధ్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం,నాణ్యత ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.సరైన తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యం సేకరించి, కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని ఆదేశించారు.గ్రేడ్ - ఏ రకానికి రూ.2389,కామన్ రకానికి రూ.2369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ.500 ప్రభుత్వం ఇస్తుందని,వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ అందుతుందని పేర్కొన్నారు.ప్రతి కేంద్రంలో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని,రైతులకు షామియానా,నీటి సదుపాయం కల్పించాలని సూచించారు.తేమ శాతం,తాలు,తప్ప తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.మహిళా సంఘాల బాధ్యులు ధాన్యం కొనుగోలు చేసి, ఆర్థికంగా బలపడాలని పేర్కొన్నారు.ధాన్యం సేకరణ పూర్తి అయిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయాలని అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్,అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య,ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి జగద్గురు పర్యటనకు రజకులు సన్నద్ధం

**- రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము**

**సూర్య,వేములవాడ**



వేములవాడ పట్టణానికి విచ్చేస్తున్న శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధురశేఖర భారతి స్వామికి స్వాగతం పలికేందుకు రజకులు భారీ సంఖ్యలో సిద్ధంగా ఉన్నట్లు రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం కలవడం జరిగిందని పేర్కొన్నారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడికి యత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్టుకు డిమాండ్, తహసీల్దార్‌కు వినతి

**సూర్య ఇల్లంతకుంట**



చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాదిపై కేసు నమోదు చేసి,న్యాయవాది లైసెన్స్‌ను రద్దు చేసి అరెస్టు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనతో డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వ ర్యంలో ఆర్ఐ.సంతోష్ కుమార్‌కు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశా రు. సుప్రీంకోర్ట్‌లో జస్టిస్ గవాయి మీద జరిగిన ఘటనపై ప్రభుత్వాలు వెం టనే చర్యలు చేపట్టి దుండగునికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, న్యా యవాద లైసెన్సు పూర్తి అద్దుచేసి వారిపై చట్టపరమైన శిక్ష వేసేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వివిధ రకాల నిరసనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యదర్శి బాబు, నాయకులు రామంచ మధు, గడ్డం సింహాద్రి, వివిధ గ్రామాల వారు వున్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 వాలీబాల్‌కు విద్యార్థుల ఎంపిక

**సూర్య సిరిసిల్ల టౌన్**





అండర్ 19 వాలీబాల్ స్టేట్ లెవెల్ ఎంపికకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.కరీంనగర్‌లో నిర్వహించిన అండర్ 19 వాలీబాల్ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులుకె.అక్షిత్,కె.సాయి చరణ్‌లు స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘు నందన్,కళాశాల క్రీడాల ప్రతినిధి ఈ.కనకయ్య,అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్

**సూర్య గంభీరావుపేట**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు కరువారి శంకర్ కూతురు రమ్య-నవీన్ కుమార్‌ల వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్,పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు హాజరై నూత వధూవరులను ఆశీర్వదించారు.

## రాజన్న సేవలో ఏఐసీసీ అబ్జర్వర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ వి మన్నే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**- జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**సూర్య బోయినపల్లి**



సుప్రీం కోర్టు జస్టిస్ బిఆర్ గావాయ్ మీద జరిగిన దాడి విషయంపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు బోయినపల్లి మండల తహసిల్దార్ నారాయణ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జస్టిస్ గావాయ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ విహెచ్పి జిల్లా కోకన్వీనర్ కే రవీందర్, మండల అధ్యక్షులు రమేష్,మండల ఉపాధ్యక్షుల ఇల్లందుల రాజు, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు అక్కనపల్లి పర్శరాములు, దళిత నాయకులు పాలుగోన్నారు.

## తెలంగాణ బంద్‌కు టియుడబ్ల్యుజే హెచ్-143 మద్దతు

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్**

**సూర్య,వేములవాడ**



బీసీ రిజర్వేషన్లతో ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ అఖిలపక్షం ఆధ్వర్యంలో తెలంగాణ బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండు వినోద్, ఎన్యుజెఐ, టియుడబ్ల్యుజే హెచ్143 మద్దతు కోరారు. దీనిపై ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ సానుకూలంగా స్పందిస్తూ, సంపూర్ణ మద్దతు తెలిపారు.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు

# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరకు టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం నగదు, బోనస్ నగదు 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన పై చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, డిసివో మనోజ్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేంద్ర రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన భద్రతలో సరికొత్త ఆవిష్కరణ డాడిస్ రోడ్డు

**- జిల్లా డిటిఓ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా తాటిపల్లి డిటివో కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ డాడీస్ రోడ్ ఫ్రాంచైజ్ ను ప్రారంభించి డాడిస్ రోడ్ క్యూఆర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ జగిత్యాల జిల్లా సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామిలు వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరణ ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు.ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. వివరాలు తెలుసుకున్న డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం. శ్రీనివాస్ మాట్లాడుతూ డాడిస్ రోడ్ ఆప్ ఒక అద్భుతమని గోల్డెన్ అవర్స్లో వాహన దారులకు రక్షణ కవచంలో ఉపయోగపడే కాపాడుతుందని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామిలకు సేల్స్ ఎగ్జిక్యూటివ్లకు అభినందనలు తెలిపారు. అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ను జిల్లాలో వాహనాలు నడపే ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.వి.ఐ సిహెచ్ రామ రావు, డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్,పర్వతం సతీష్,పర్వతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో జగిత్యాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పి.శివకుమార్ కబడ్డీలో 9వ తరగతి చదువుతున్న అక్షిత్ బాస్కెట్బాల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ధరావత్ చంద్రకళ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు,ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్,శ్రీనివాస్ సురేందర్,మల్లికార్జున్ పద్మ,విద్యాదేవి,సంజీవయ్య,అరుణ,రజిని,రాజేశ్,చంద్రయ్య పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా తిరుపతి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల వ్యవసాయ అధికారిగా ఎన్ తిరుపతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కొల్వాయి సొసైటీ నీ విసిట్ చేసి స్టాక్ వివరాలు తెలుసుకోవడం జరిగింది. రైతులతో సమావేశమై వానకాలం వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించడము జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అయ్యోరి వినోద్, శిరీష, సొసైటీ సిఈవో రాజేందర్, కొల్వాయి రైతులు పాల్గొన్నారు.

## నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

**- రాజకీయ, అఖిలపక్ష కమిటీ నాయకులు, బీసీ జేఏసీ**

**సూర్య మెట్‌పల్లి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించి వెంటనే బీసీ బిల్లును ఆమోదించాలని నేడు తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని రాజకీయ, అఖిలపక్ష కమిటీ, బీసీ జేఏసీ నాయకులు కోరారు. శుక్రవారం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సీపీఐ, బీసీ జేఏసీ నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, బ్యాంకులు, స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పుప్పాల లింబాద్రి, బొడ్ల రమేష్, తోగిటి అంజయ్య, బొమ్మలశంకర్,ఆకుల ప్రవీణ్, మొరపు జలంధర్,ఆకుల శ్రీనివాస్, మొరపు తేజ, సంగు గంగాధర్, బొడ్ల ఆనంద్, పుప్పాల అంజయ్య, బొడ్ల నరేష్, దోమకొండ రమేష్, రంజిత్, రమేష్ యాదవ్, సంగు అంజయ్య, బొడ్ల అంజయ్య, ఆకుల సంజీవ్, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఇజిఎస్ పనుల బిల్లులను మంజూరు చేయండి

**- మంత్రి సీతక్కను కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కార్యాలయంలో కలిసి నియోజకవర్గంలో జరిగిన ఈజీఎస్ పనుల బిల్లులను మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు.జగిత్యాల నియోజకవర్గంలో పూర్తయిన ఇజిఎస్ పనుల బిల్లులను త్వరిత గతిన మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి బిల్లుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జగిత్యాల నియోజకవర్గంలో నూతన అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల ధరూర్ జడ్పిహెచ్ఎస్ క్యాంప్ పాఠశాలలో విద్యార్థుల కోసం పోలీస్ శాఖ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు మురళి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చిన ఎలాంటి లింక్ ఓపెన్ చేయకూడదని, ఇంట్లో తల్లిదండ్రుల ఫోన్ వాడేటపుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ జరిగి మన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్లైయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ,మనోహర్,కిరణ్,బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్,జలీల్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో హుండి లెక్కింపు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి హుండీలు శుక్రవారం రోజున విప్పిలెక్కించగా మొత్తము ఆదాయము రూపాయలు 5,53,403 వచ్చింది.ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాజమౌళి,ధర్మపురి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పోలీసు సిబ్బంది శంకర్, భీరుపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోష్ కుమార్, మధు కుమారా చార్యులు,తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ ఇంచార్జి రవీందర్,సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా దరఖాస్తు చేసిన చెదలు

**సూర్య-కథలాపూర్**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా పదవికి శుక్రవారం మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు చెదలు సత్య నారాయణ దరఖాస్తు చేసుకున్నారు. ఎఐసిసి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జిల్లా ఇంఛార్జి జయకుమార్‌కు దరఖాస్తును అందజేసి బిసి వర్గానికి చెందిన నాకు అధ్యక్షా పదవి అవకాశం ఇవ్వాలని,ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయనను కోరినట్లు తెలిపారు.

## రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

**సూర్య,రాయికల్**

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యంతో నేడు బిసి ఐకాస చేపట్టనున్న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు కోరారు.రాయికల్ పట్టణం లో నాయకులు మాట్లాడుతూ వాణిజ్య, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు,ఇట్టి బందును పాటించి,స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలుపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాయికల్ మండల,పట్టణ అధ్యక్షులు బండారి సాయిరాజ్ గౌడ్, సామల్ల సతీష్,యువజన సంఘం అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి విజయ్,ఉపాధ్యక్షుడు తునికి నాగరాజు, బారతపు నర్సయ్య,మాచర్ల మారుతి,సంఘ సభ్యులు నాగుల రమేష్,ముడపల్లి వేణు, శేఖర్,ఆడేపూ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 18 అక్టోబర్ 2025 5


## పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాం పూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ముది రాజు కుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించబోయే నూతన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక నాయకు లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణా రావుతో పాటు పలువురు నాయకులను ముది రాజ్ కుల సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ముదిరాజ్ కులస్తులు కలిసికట్టుగా



పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టడం అభి నందనీయమన్నారు. స్థానిక అర్చకులు వల్లూరి సురేష్ శర్మ, మహేష్ శర్మలు పూజా కార్యక్రమా న్ని నిర్వహించి ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు పలువురి నాయకులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య,వంగల తిరుపతిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ మండ ల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయ కులు సుముఖం మల్లారెడ్డి, అరెల్లి రమేష్, ఈద సత్యనారాయణ రెడ్డి, దొంకెన మొగిలి, బంగారు రమేష్, మాదాసు సతీష్, ఈర్ల శ్రీనివాస్, సొన్నా యి టెంకం శివరామకృష్ణ, మేడి అశోక్ గౌడ్, నోముల కిరణ్, నక్కల కొమురయ్య, కల్వల తిరు పతి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సురేష్, మోహన్, రాయమల్లు, రాజు, ముదిరాజ్ సంఘం కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిక స్వేచ్ఛకు సంకెళ్లు... ప్రజాస్వామ్యానికి చేటు...

### -పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పత్రికలు స్వేచ్ఛగా పనిచేయగల సమాజంలోనే ప్రజాస్వామ్యం పరఢవిల్లుతుంది. అటువంటి ప్రతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లేనని పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాక్షి ఎడిటర్ పై ఏపీ పోలీసులు వేధింపులు, అక్రమ కేసులకు నిరసనగా తెలంగాణ స్తూపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం రాజీవ్‌రహదారి పై వివిధ ప్రజాసం ఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వానికి, ఏపీ పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లేకార్డులు ప్రదర్శించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభాల్లో ఒకటైన మీడియా ప్రతిపక్ష పాత్ర పోషించడం సర్వసాధా రణం. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నా రనే కక్షతో సాక్షిపై కక్ష కట్టి, సాక్షి ఎడిటర్




ధనుంజయరెడ్డి పై పోలీసుల వేధింపులు చేయ టం సరికాదనీ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపి వారి బాధ్యతలను గుర్తు చేసేది మీడియా అలాంటి మీడియాను అణగదొక్కాలని చూస్తున్న ఏపీ ప్రభుత్వ తీరును ప్రతి ఒక్కరు ఖండించాలని ఈ సందర్భంగా ఆయనకు కోరారు.ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛ పై దాడి చేయడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వం చేసే తప్పిదాలను ఎత్తి చూపితే ప్రభుత్వం దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఆరెల్లి మల్లేష్, ఎర్రోజు వేణు గోపాల్, బెజ్జంకి నరేష్,కాల్వ రమేష్, ముద్దసాని సమ్మయ్య, మోతుక్కూరి శ్రీనివాస్, కీర్తి రమేష్, లైశెట్టి రాజు, కేతిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఆరుకుటి మల్లేష్ యాదవ్, అడ్డగుంట రాజేందర్, మర్రి సతీష్‌రెడి,కొయ్యాడ తిరుపతి,మొగిలి, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, వెంకటేష్, మరుపాక అంజయ్య, సంకే రాజు, తోట సతీష్, చందర్, ప్రసాద్, దొమ్మటి రాజేష్, నల్లాపు తిరుపతి, తిరు మల సురేష్, నాగపూర్ తిరుపతి, హరిప్రసాద్, మామిడాల కుమార్, గాదె బాలయ్య, తాళ్ల రమేష్, గుర్రం వంశీ, జంగ సంపత్ యాదవ్, గొర్రె తిరుపతి, ముంజే శ్రీనివాస్, అమర్, శ్రీనివాస్, బాలయ్య, వినయ్, కుమార్, శ్రీనివాస్, వామపక్ష నాయకులు కల్లేపల్లి అశోక్, సీపల్లి రవీందర్, మానస్ కుమార్, బీఆర్ఎస్ నేతలు ఉప్పు రాజ్ కుమార్, పెంచల శ్రీధర్, బొడ్డుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రధాన అర్చకుడిని దూషించిన చైర్మన్

### - అర్చకుల పట్ల పాలక మండలి దురుసు ప్రవర్తన సరి కాదు - అర్చక సమాఖ్య అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ

**సూర్య ఓదెల**

ఓదెల మలిఖార్జున స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ధూపం భద్రయ్య పై చైర్మన్ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆలయ ఈవో బి సదయ్యకు వినతిపత్రం ఇచ్చిన అర్చక సంఘం.ఈ సం దర్భంగా అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ శుక్రవారం ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో అర్చకుల విధు ల్లో పాలక మండలి అతి జోక్యం మీద మీడియా తో మాట్లాడారు. రాజకీయ ప్రమేయంతో ధర్మ కర్తలుగా నియమించబడ్డవారు.దేవుడికి నిత్య కళ్యాణం విషయంలో తమ బంధువులు వచ్చే దాకా ఆగలేదని నేపంతో నిత్య కళ్యాణం. 11 గంటలకు జరిపించాలని అనడం సమంజసం కాదని, గత 20 సంవత్సరాల నుండి ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నిత్య కళ్యాణం చేయడం జరుగుతుందని కానీ నూతనంగా వచ్చిన చైర్మన్ కళ్యాణ కార్యక్రమాన్ని 11 గంట



లకు మార్చాలని పట్టు పట్టడంతో ఇది అలా చేయకూడదు అని ఆలయప్రధాన అర్చకులు వీరభద్రయ్య అనగానే ఆగ్రహంతో ఊగిపోయి దూషించినట్లు తెలిపారు.ఆగమ నియమాల్లో జోక్యం చేసుకోవడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఆధ్యాత్మికవేత్త అయిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని, ఆయన సానుకూలంగా స్పందిస్తారనే నమ్మకం తమ కుందని పేర్కొన్నారు. భక్తుల నమ్మకంతోనే ఆలయం ఇంతగా అభివృద్ధి చెందిందని, వారి నమ్మకాలు,మనోభావాలు దెబ్బతినేలా పాలకమండలి వ్యవహరించడం సరికా దన్నారు. తమ ఆవేదనను అర్థం చేసు కోకపోతే రాష్ట్రమంతా ఈ విషయం గురించి స్పందించేలా చేస్తామని హెచ్చ రించారు.ఆలయ చైర్మన్ అర్చకుడుపై అసభ్య పదజాలంతో దూషించడం సమంజసం కాదని అన్నారు. రాజకీ యాలకు మేము చాలా దూరమని రాజకీయాలతో మాకు సంబంధం లేదని మాకు దేవాలయంలో పూజలు చేయడం ,అర్చనలు చేయడం భక్తులతో మమేకం కావడమే మా పని తప్ప రాజకీయాలతో మాకు ఎలాంటి పని లేదని అలాంటి మమ్మల్ని అవమానిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, తణుకు రత్నాకర్ శర్మ, పవన్ కుమార్, వీర భద్రయ్య, పంచాక్షరి, భవాని ప్రసాద్, గంగాధర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన తుమ్మలు, పిచ్చి మొక్కలు తొలగింపు

### - సార్లు స్పందించారు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్-రాం నగర్ మధ్య ఉన్న ప్రధాన రహదారిలో రోడ్డు పక్కన పెరిగిన తుమ్మలు పిచ్చి మొక్కలను శుక్రవారం గ్రామ పంచా యతీ ఆధ్వర్యంలో తొలగించారు. స్పెషలాఫీసర్ సార్/ సెక్రటరీ సార్... దసరా పోయింది సార్... దీపావళి వస్తుంది సార్...కనీసం గ్రామంలో రోడ్ల పక్కన తుమ్మలు, పిచ్చి మొక్కలు భారీగా చేరాయని మాజీ సర్పంచ్ పల్లె





ప్రతిమ పీవీరావు ఫొటోలతో వాట్సప్ గ్రూపులలో విన్నవించారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. ప్రమాదాలు జరుగుతున్నాయి. జరా వీటిని తొలగిస్తారా! సార్లు అని కోరడం జరిగింది. దీనికి స్పందించిన స్పెషలాఫీసర్,మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, గ్రామ పంచా యితీ కార్యదర్శి గంగుల సంతోష్‌లు జే.సీ.బీ ద్వారా వీటిని తొలగించారు.

## దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లు ప్రారంభం

**సూర్య జూలపల్లి**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్ల ను శుక్రవారం మండల విద్యాధికారిణి సరస్వతి ప్రారంభించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు కేవలం విద్యార్థినిలకు మాత్రమే సరిపడటంతో బాలురు ఆరు బయటకు వెళ్ళుటకు ఇబ్బందులు పడుతున్నారని గాయత్రి గుప్తా నేతృత్వంలోని దాస్ సేవా సమితి సుమారు రూ.6లక్షలతో ఆధునిక హం గులతో మరుగుదొడ్లు నిర్మించడం అభినందనీయమని అన్నారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి దాతలను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు చేపడితే విద్యార్తులు,సమాజం బాగుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, సేవాసమితి ప్రతినిధులు కోదాడ రవి, సందీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలి

### - జాతీయ బీసీ సంఘం కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నేటి తెలంగాణ బంద్‌ను పెద్దపల్లి ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ పిలుపునిచ్చారు. జాతీయ బీసీ సంఘం కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర బంద్ లో అన్ని సంఘాలు రాజకీయ పార్టీ లు మద్దతు తెలియజేసిన నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఇతర వ్యాపార



సంస్థలన్నీ కూడా మూసివేసి సహకరించాలనికోరారు. రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందని ఇతర ఏ మార్గాల ద్వారా ఈ సాధ్యం కాదని ఇదే విషయం తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో కూడా తేటతెల్లమైందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించి బంద్‌లో పాల్గొని 42 శాతం బీసీ రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ బిడ్డలం దరూ కోరుకుంటున్నారనే విషయాన్ని సుప్రీంకోర్టుకు హైకోర్టుకు తెలియ జేయాలని కోరారు.

# డిసిసి అధ్యక్ష పదవి రేసులో "కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి" మొగ్గు?

**- మహిళా కోటలో సత్య ప్రసన్న రెడ్డి పేరు**

**- బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రతి ప్రతిపక్ష ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు**

**సూర్య రామడుగు**

ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో నోటిఫికేషన్ వెలువడింది. ఈ నేపథ్యంలో 42 శాతం బీసీలకు ఇవ్వడం కాదని కోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థలు ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ డిసిసి అధ్యక్ష నగర అధ్యక్ష పదవులపై పార్టీలో పనిచేస్తున్న నాయకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ డిసిసి అధ్యక్ష పదవికి 32 మంది దరఖాస్తు చేసుకొని పోటీల్లో నిలిచారు. వీరిలో ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జిగా పనిచేస్తున్న వెలిచాలరాజేందర్ రావు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ వైద్యుల అంజని కుమార్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మహిళా కోటాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి తో పాటు పలువురు పోటీ పడుతున్నారు. ఈ పోటీలో రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీఎంపీటీసీ ప్రస్తుత కరీంనగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి చిప్పకుర్తి గ్రామానికి చెందిన బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ డిసిసి అధ్యక్ష పదవికి రేసులో ఉన్నారు.



కాగా కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి డిసిసి అధ్యక్ష పదవిని కాంగ్రెస్ అధిష్టానం కట్టబెట్టేం దుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు నిఘా నివేదికల ద్వారా తెలిసింది. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ నుండి 2014 నుండి2019 వరకు ఎంపీటీసీగా2019 నుండి 2024 వరకు సర్పంచ్ గా గెలిచి ప్రతిపక్ష పార్టీ మహిళా ప్రజాప్రతినిధిగా ఉండి గోపాల్ రావు పేట గ్రామ అభివృద్ధికి తోడ్పడింది. అప్పటి చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ ఉన్న కాలంలో మండల సర్వసభ్య సమావేశంలో కర్ర సత్య ప్రసన్నారెడ్డి సంధించిన ప్రశ్నలకు అప్పటి ఎమ్మెల్యే బొడిగె శోభ దీటైన సమాధానం చెప్పలేకపోయింది. అప్పుడు సర్వసభ్య సమావేశంలో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పటికీ బిఆర్ఎస్ పాలనలో అధికారులకే ముచ్చెమటలు పట్టించింది. కొంతమంది కాంగ్రెస్ నాయకులు గెలిచినప్పటికీ బిఆర్ఎస్ పార్టీలో జంపింగ్ చేసి చేరిపోయారు. కానీ సత్య ప్రసన్నారెడ్డి మండలంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజాప్రతినిధిగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పదేళ్లు సర్పంచ్ ఎంపీటీసీ పదవిలో ఉండి అటు అధికారులలో ఇటు ప్రజలలో శభాష్ అనిపించుకున్నారు. అటు తర్వాత 2020 జిల్లా ఉపాధ్యక్షురాలుగా జిల్లాలోని 2021లో శంకరపట్నం 2022లో కొత్తపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి జిల్లాలోని అత్యధిక పార్టీ సభ్యత్వాలు విస్తృతంగా చేయించి ప్రథమ స్థాయిలో నిలిచారు. జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి 32 మంది పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా కాంగ్రెస్ అధిష్టానం పెట్టిన నియమాలలో ఎక్కువగా సత్య ప్రసన్న రెడ్డికే ఛాన్స్ ఉన్నట్లు నిఘవర్గాల సమాచారం. పార్టీలో గత పదేళ్ల నుండిపార్టీకి విస్తృతంగా పని చేస్తూ ప్రజల నుండి మన్ననలు పొందారు. మహిళా కోటా కింద ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న కర్ర సత్య ప్రసన్నారెడ్డికే ఎక్కువగా డిసిసి అధ్యక్ష పదవి కట్టబెట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానంమొగ్గుచూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జిల్లా పరిశీలకులుగా కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే శ్రీనివాస్ కొనసాగుతున్నారు. మరో రెండు రోజుల్లో డిసిసి అధ్యక్ష పదవిని కట్టబెట్టేందుకు కసరత్తు జరుగుతుంది. మహిళా కోట కింద కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి అధిష్టానం మొగ్గుచూపుతున్నట్టు తెలిసింది.

# వసన్ ఐ కేర్ - ఎఎస్జీ హాస్పిటల్ దీపావళి ప్రత్యేక సేవా కార్యక్రమం

**- పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్, శస్త్రచికిత్స**

**సూర్య కరీంనగర్**

దీపావళి పండుగ సందర్భంగా వసన్ ఐ కేర్ – ఎఎస్జీ హాస్పిటల్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం అక్టోబర్ 15 నుండి 24 వరకు కొనసాగుతుంది. 15 సంవత్సరాల లోపు పిల్లలలో పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్, శస్త్రచికిత్స అందించబడుతుంది. దేశవ్యాప్తంగా వసన్ ఐ కేర్ యొక్క అన్ని బ్రాంచీలలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. రోగుల నుండి ఫార్మసీ, అనస్తీషియా, ఆప్టికల్ సేవలకే కేవలం ఖర్చు వసూలు చేయబడుతుంది.కరీంనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.మైథిలి, డా.హరిత మాట్లాడుతూ దీపావళి పండుగలో వెలుగులు, పటాకుల కాంతులు



ఆనందాన్ని పంచుతాయి. అయితే పటాకుల వల్ల చిన్నారుల్లో కంటి గాయాలు, దృష్టి నష్టం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2023లో దేశవ్యాప్తంగా నమోదైన పటాకుల వల్ల కంటి గాయాల కేసుల్లో 60 శాతం పిల్లలవే కాగా, 10 శాతం కేసుల్లో శాశ్వత దృష్టి నష్టం సంభవించింది. ఈ నేపథ్యంలో ప్రతి చిన్నారి కంటి ఆరోగ్య రక్షణ బాధ్యతను సమాజం పంచుకోవాలనే సంకల్పంతో వసన్ ఐ కేర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు ధరించడం, కనీసం ఐదు మీటర్ల దూరం పాటించడం, పిల్లలను పెద్దవారి పర్యవేక్షణలో మాత్రమే పటాకులు వెలిగించనివ్వడం వంటి జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యులు సూచించారు. గాయం జరిగినప్పుడు కళ్లను రుద్దకూడదు, ఒత్తిడి చేయకూడదు, వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు.దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 571 2222 అందుబాటులో ఉంది. "ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలి – గాయాలు కాదు" అని వసన్ ఐ కేర్ – ఎఎస్జీ హాస్పిటల్ వైద్యులు తెలిపారు.

## ఇన్నోవేషన్ లో సెయింట్ జార్జ్-CBSE విద్యార్థుల ముందంజ

**సూర్య కరీంనగర్**



PRAYAAS-NCERT వారు విద్యార్థులలో పరిశోధనా సామర్థ్యం పెంపొందించే దిశగా విద్యార్థుల నుండి పరిశోధనకు అనుగుణంగా ఉండే ప్రాజెక్టులను పంపించడానికి ఆహ్వానించడం జరిగింది. ఇందులో భాగంగా కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE)లో 9వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినులు ధృతిశ్రీ, అక్షయ, గైడ్ టీచర్ మల్లికార్జున్,శాతవాహన యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రొఫెసర్ డా. సురేష్ విలువైన సలహాల ద్వారా వేప ఆకుల దోమతెరలను తయారుచేసి PRAYAAS-NCERT వారికి పంపడం జరిగింది. ఇది జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ వారిచే Short list చేయబడి జాతీయ స్థాయికి ఎంపిక అవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ప్రాజెక్టుకు కృషి చేసిన టువంటి అందరికీ అభినందనలు తెలుపుతూ, ఇందుకుగాను జాతీయ విద్య పరిశోధన శిక్షణ కేంద్రం వారిచే ఇంటర్వ్యూ తదుపరి దశకు ఎంపికైందని తెలుపుటకు హర్షిస్తున్నాము. తదుపరి దశలో కూడా మంచి ప్రదర్శన కన బరిచి ప్రాజెక్టు సక్సెస్ చేయాలని ఆశిస్తున్నట్టు చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్స్ భార్గవ్, ప్రియదర్శిని, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మ దగ్ధం

**- సీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**సూర్య కరీంనగర్**



మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్య క్షుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణపై బిఆర్ఎస్ నేత రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నేడు ఇందిరా చౌక్ వద్ద రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ రసమయి బాలకిషన్ తన అనుచిత వ్యాఖ్యలతో నియోజకవర్గ ప్రజలకు తగిన సందేశం ఇవ్వలేదని, గతంలో కూడా బ్లాక్ మెయిల్ ద్వారా పార్టీ టికెట్ పొందిన చరిత్ర ఉన్నవాడని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సానుకూలంగా స్వీకరించేవారిని అడ్డగించడమే కాక, భౌతిక దాడులకు గమ్యంగా మారితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, సముద్రాల లక్ష్మణ్, జీడి రమేష్, దన్న సింగ్, కుర్రపోచయ్య, దండి రవీందర్, దీకొండ శేఖర్ బాబు, అస్తపురం రమేష్, పెద్ది గారి తిరుపతి, సలీముద్దీన్, రాజ్ కుమార్, కనకం విద్యాసాగర్,నిహాల్, గాలి అనిల్, మంద మహేష్, బషీర్, షహేన్షా, మిరాజ్, కిరణ్, రాజ్ కుమార్, మహిళా నాయకురాలు యనమల మంజుల, కవిత, తిరుమల, లత, మమత, షబానా, హసీనా పాల్గొన్నారు.

## శిశు మందిర్‌లో గ్రీన్ డే సెలబ్రేషన్స్

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్, కరీంనగర్ లో "గ్రీన్ డే" వేడుకను ఎంతో ఆనందంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో CBSE Nursery, L.K.G, U.K.G విద్యార్థులు, ఆచార్యులు, సిబ్బంది అందరూ పచ్చని రంగు దుస్తులు ధరించి పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పచ్చని వాతావరణంతో కాంతులీనేలా అలంకరించబడింది. పిల్లలకు పచ్చని కూరగాయలు, ఆకులు, చెట్లు, ప్రకృతి గురించి చూపిస్తూ "Save Green - Save Earth" అనే అంశంపై అవగాహన కల్పించబడింది. గ్రీన్ థీమ్ పై చిత్రాలు, వస్తువులు, మోడల్స్ ప్రదర్శించగా, విద్యార్థులు వాటిని ఎంతో ఆసక్తిగా వీక్షించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పూలాల శ్యామ్, డాక్టర్ నాళ్ళ సత్య విద్యాసాగర్,గట్టు శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకులా దేవి అభినందించారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య కరీంనగర్**




స్థానిక కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను పాటల రూపంలో, నాటక రూపంలో మరియు నృత్య రూపంలో కళ్ళకు కట్టిన విధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.ఎం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు,ఉపాధ్యాయునిఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి

**- బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జూపాక మునిందర్**

**సూర్య రామడుగు**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల ఐక్యవేదిక బీసీ కులా లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆపాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా తెలంగాణ రాష్ట్రబంద్ పిలు పుమేరకు రాష్ట్ర భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వ్యాపారులు వివిధ పాఠశాలలు ప్రజలు బిసి రిజర్వేషన్ కొరకు సం పూర్ణంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేసి సహకరించి విజయవం తం చేయాలని టిఆర్ఎస్ అధికార ప్రతినిధి జూపాక మునిందర్ కోరారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన యువకులు

**సూర్య కరీంనగర్**



ఇరవై నాలుగో డివిజన్‌కు చెందిన బీసీ కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నగర మాజీ ప్రధాన కార్యదర్శి, నగర డ్రైవింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది యువకులు, మహిళలు తెలంగాణ జాగృతిలో చేరారు. వారికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు కప్పి ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్, సాయి, రాజు, ప్రభాకర్, మీట్టు, రఘు, సాయి, శోభన్, అక్షయ్ కూడా పాల్గొన్నారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, సీనియర్ నాయకులు మేకల తిరుపతి, ఎంఎ రాజి, గాలిపెల్లి రత్నాకర్, శ్రీరాముల రమేష్, కొత్తూరు రఘు, పూసాల పవన్, గర్శకుర్తి విద్యాసాగర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూ, కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతిని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.

# అందరికీ పక్కా ఇళ్లు
# కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**- ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్**





**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట్‌లో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నగరంలోని అన్ని డివిజన్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇస్తామని ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకుని భూమి ఉండి అర్హత కలిగిన వారికి ఏదైనా కారణం చేత ఇల్లు మంజూరు కాకపోతే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గానికి 3500 ఇళ్లు నిర్మించి ఇస్తామని కరీంనగర్ నియోజక వర్గంలో ఇంకా పూర్తి కాలేదని అర్హులకు అవకాశం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. లబ్ధి దారులు ఆకుల రమ్య రవీందర్ కుటుంబసభ్యులకు నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గుర్రం బాపురెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర స్వామి గౌడ్, బుర్ర నారాయణ గౌడ్, కూర నరేష్ రెడ్డి, పల్ల ఆంజనేయులు, తప్పట్ల ఆంజనేయులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో దీపావళి ముందస్తు వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి వేడుకల్లో విద్యార్థిని విధ్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే వేషధారణలతో దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను నాటక రూపంలో, కథల రూపంలో కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. వేడుకలలో భాగంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి మాట్లాడుతూ చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగ నిర్వహించుకుంటాము. ఈ సంతోషకర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించే సమయంలో, టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు పారమిత తల్లిదండ్రులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా పర్యావరణహిత స్వదేశీ దీపావళి - "ఫేరియా ఫియెస్టా 2"

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం పర్యావరణ హిత స్వదేశీ దీపావళి "ఫేరియా ఫియెస్టా - 2" ప్రదర్శన, క్యాంపస్ ఎకో బజార్ ఘనంగా నిర్వహించబడింది. శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ జ్యోతి ప్రాజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా ఎస్.ఆర్.ఆర్. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామ కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి పాల్గొన్నారు. సమన్వయకర్త డాక్టర్ నల్ల మనోజ్ కుమార్, డాక్టర్ విద్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉప నియంత్రకులు రాజనిదేవి, అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు స్వదేశీ ఉత్పత్తులు, హస్తకళా వస్తువులు, సహజ పదార్థాలతో తయారు చేసిన వినియోగ వస్తువులను ప్రదర్శించి ఆకర్షణగా నిలిచారు. ముఖ్య ఆకర్షణలు చిత్రలేఖన పోటీలు, ఆకులతో తయారు చేసిన రంగవల్లులు, మేహందీ, చేతిపనులు, ఊరగాయలు, మట్టి బొమ్మలు, జ్యూట్ సంచులు, ఆయుర్వేద ఉత్పత్తులు, పత్ర కళాకృతులు, దేశీ నెయ్యి, పత్తి వస్త్రాలు, విత్తన బంతులు, వ్యర్థాల పునర్వినియోగ వస్తువులు. డాక్టర్ నల్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని, ప్రొఫెసర్ కె. రామ కృష్ణ స్వదేశీ ఉత్పత్తుల అవగాహన, ప్రకృతి పరిరక్షణపై చైతన్యం పెరుగు తుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## చామనపల్లి శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ నియామకం

**సూర్య కరీంనగర్**



చామనపల్లి శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ నూతన కమిటీ పదవుల ఎంపికలు శుక్రవారం నిర్వహించబడిన సమావేశంలో పూర్తయ్యాయి. ఇందులో మేరుగు సాయికృష్ణ యాదవ్‌ను అధ్యక్షుడిగా, బుసరపు మహేష్‌ను ఉపాధ్యక్షుడిగా, బోగొండ రమేష్‌ను ప్రధాన కార్యదర్శిగా, దికొండ మహేష్‌ను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలు, భక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కమిటీ కృషి చేస్తుందని అధ్యక్షుడు మేరుగు సాయికృష్ణ యాదవ్ తెలిపారు.

## కో- అపరేటివ్ కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల షెడ్యూలు జారీ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలక మండలి ఎన్నికలకు, ఎన్నికల అధికారి, జగిత్యాల జిల్లా సహకార అధికారి, సి.హెచ్ మనోజ్ కుమార్ శుక్రవారం నాడు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల కోసం అక్టోబర్-21,22,23 తేదీలలో నామినేషన్ల స్వీకరిస్తారు. కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో చేపడుతారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్-24న, నామినేషన్ల ఉపసంహారణకు అక్టోబర్-25న తుది గడువు. బరిలో ఉన్న అభ్యర్థులకు అక్టోబర్-25న గుర్తులు కేటాయింపు చేస్తారు. నవంబర్ 1న పోలింగ్ నిర్వహిస్తారు. కరీంనగర్ ఓట్ల కోసం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్‌ను, జగిత్యాల ఓటర్ల కోసం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, జగిత్యాలను పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేశారు. నవంబర్ 1న పోలింగ్ అనంతరం కౌంటింగ్ నిర్వహిస్తారు. నూతన పాలకమండలి ఎన్నిక నవంబర్-4 లోపు నిర్వహిస్తారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు దీపావళి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ముందస్తుగా నిర్వహించిన దీపావళి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్ష్మీమాత విగ్రహానికి పూజ నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. డా.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి ఉత్సవాలు చీకటిపై వెలుగు ప్రసారం చేసే గొప్ప సంప్రదాయం, పర్యావరణ పరిరక్షణ విధానాలను పాటిస్తూ దీపాలను వెలిగించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలంకరణలు ఆకర్షణీయంగా సాగాయి. వేడుకల్లో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఆర్గానిక్ దీపావళి వేడుకలు

**సూర్య కరీంనగర్**



భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి రమణ రావు దీప ప్రజ్వలన చేసి ప్రారంభించగా, విద్యార్థులు తమ బృందగానంతో అలరింప చేశారు. ఆర్గానిక్ దీపావళి గురించి ఎంతో చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులు నరకాసుర వధ నాటక ప్రదర్శన, న్రత్య ప్రదర్శనతో అలరింపచేశారు. విద్యార్థులు తమ స్రజనాత్మకతను జోడించి తయారు చేసిన దీపాలు ఎంతో ఆకర్షణీయంగా ఉండి విజేతలుగా నిలిచారు. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మన పండగల గురించి, వాటి వెనుక ఉన్న పురాణ ఇతిహాసాలు తెలుసు కోవాలని, బాంబుల మోతలతో పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవాలని తెలియచేస్తూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత చిన్న పిల్లల గుండె శస్త్రచికిత్స శిబిరం

**సూర్య కరీంనగర్**




ప్రతిమ ఆసుపత్రి, నగునూరు, ప్రతిమ ఫౌండేషన్ హీలింగ్ లిటిల్ హార్ట్స్, లండన్ సహకారంతో "ఎనిమిదవ విడత ఉచిత చిన్న పిల్లల గుండె శస్త్రచికిత్స శిబిరం" ఈ నెల 19 నుండి 25 వరకు ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నగునూరు, కరీంనగర్‌లో నిర్వహిస్తోందనీ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా.జాన్ ఇస్రాయిల్ తెలిపారు. డాక్టర్ దన్నపనేని రమణ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్, తమ బృందంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిమ ఆసుపత్రి కార్డియాలజీ, సీటీ సర్జరి, పీడియాట్రిక్స్ అనిస్తీషియా విభాగాలు కూడా సహకరిస్తున్నాయి. 2017 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 106 మంది చిన్నారులకు విజయవంతమైన ఉచిత గుండె శస్త్రచికిత్సలు అందించబడాయి. ప్రతి చిన్నారి కుటుంబాల్లో వెలుగు, సంతోషం నింపడం ప్రధాన లక్ష్యం అని అన్నారు.

## "విన్నర్స్" పాఠశాలలో ముందస్తు "దీపావళి సంబరాలు"

**- పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్**

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్ దీపావళి ప్రత్యేకతను గురించి విద్యార్థులకు చిన్నారులకు వివరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రత్యేకమైన ముగ్గులను వేసి దీపాలంకరణ చేశారు. చిన్నారులు వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## CIER పోర్టల్ ద్వారా పోయిన ఫోన్ అప్పగింత

**సూర్య తిమ్మాపూర్**



గత ఆరు నెలల క్రితం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ CIER పోర్టల్ ద్వారా రేణిగుంటకి చెందిన కాత రాజకుమార్‌కు గుర్తించి అప్పగించడం జరిగింది. ఎవరికైనా మొబైల్ ఫోన్ పోగొట్టినట్లయితే, CIER పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా తిరిగి పొందవచ్చని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# ఇదేనా"ఇందిరా"నగర్ పాలన..?

- కరెంటు పోతే క"నీటి" కష్టాలు..లేదంటే మురికి నీటి కష్టాలు
- సరైన రోడ్లు లేవు..పట్టించుకునే నాథుడు లేడు
- రాయికల్ పట్టణ శివారు కాలనీలో తిష్ట వేసిన సమస్యలు
- కోట్ల నిధులు మంజూరైనా అభివృద్ధి జాడలేదు



**సూర్య,రాయికల్**

దేవుడు వరమిచ్చిన పూజారి కనకరించలేదు అన్న చందంగా రాయికల్ పట్టణ శివారు కాలనీల పరిస్థితి దమనీయంగా మారింది. ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల పట్టణాల అభివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తే పాలకుల అధికారుల పర్యవేక్షణ లోపం తో పట్టణ శివారు ప్రాంతాలు సమస్యలతో తల్లడిల్లు పోతున్నాయి.దీనికి తార్కానమే రాయికల్ "ఇందిరా నగర్" కాలనీ.రాయికల్ మున్సిపల్ పట్టణ కార్యాల యానికి ప్రస్తుతం సమీపంలో ఉన్న ఇందిరా నగర్ కాలనీలో సమస్యలు తీష్ట వేయడంతో ప్రజలు సతవ తమవుతున్నారు.కాలనీ ఏర్పడిన నుండి నేటి వరకు ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు.దీనికి తోడు సరైన రోడ్ల వసతి లేక,మురికి కాలువలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఇందిరానగర్ కాలనీలో ఇండ్లు మంజూరు చేసి కాలనీ నిర్మించారు.కానీ సరైన వసతులు కల్పించడంలో అప్పటి ప్రభుత్వం తోపాటు నేటి వరకు అధికారులు,పాలకులు



విఫలమయ్యారని ఆరోపణలు చేస్తున్నారు కాలనీ వాసులు.రాయికల్ గ్రామపంచాయతీగా ఉన్నప్పటినుండి ప్రస్తుతం మున్సిపల్ పట్టణముగా ఏర్పడిన నాటికి సైతం కాలనీలో సమస్యలు తాండవిస్తూనే ఉన్నాయని ప్రజలకు కష్టాలు తప్పడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- కరెంటు పోతే క"నీటి" కష్టాలు..**

నేతలు,అధికారులు మారుతున్న మా కాలనీవాసుల నీటి కష్టాల తలరాతలు మారడం లేదని ఇందిరా నగర్ కాలనీవాసులు వాపోతున్నారు.ఇందిరా నగర్ కాలనీలో దాదాపు 200 కుటుంబాలు,600 పైచిలకు పైగా జనాభా నివసిస్తున్నారు.కాగా ఇట్టి కాలనీ లో నివసించే ప్రజలకు త్రాగు,నిత్యవసరాలకోసం నీటి కష్టాలు తీరడం లేదు.ఇట్టి కాలనీ ఏర్పడిన నుండి ఇప్పటివరకు మొత్తం కాలనీకి విద్యుత్ మోటార్ డైరెక్ట్ పంపింగ్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా కొనసాగుతుంది. కరెంటు ఉంటేనే త్రాగు నిత్యవసరాలు నీటి సరఫరా కొనసాగుతుందని లేకుంటే కన్నీటి కష్టాలు తప్పడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో కొన్ని కూడళ్ళ వద్ద మినీ ట్యాంకులు ఏర్పాటు చేసివాటి ద్వారానే ప్రజలు నీటి అవసరాలు పాలకులు తీర్చుతున్నారని, ట్యాంకు లో నీరు లేకుంటే ఇంటిలో నీరు ఉండదని కాలనీ వాసులు వాపోతున్నారు. గతంలో కాలనీకి సరిపడా మంచినీటి ట్యాంకు నిర్మించిన పాలకులు, దానికి కనెక్షన్ ఇవ్వకపోవడం, అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సైతం మిషన్ భగీరథ నీరు కాలనీవా సులకు అందకపోవడంతో పాలకుల, అధికారుల నిర్లక్ష్య వైఖరికి తార్కానంగా మా కాలనీ నిలుస్తున్నదని ఇందిరానగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- రాత్రి ఒంటి గంట వరకే విద్యుత్ వెలుగులు..లేకుంటే జాగారమే**

మంచినీటి సమస్యకు తోడు విద్యుత్ సమస్య తోడవడం తో కాలనీవాసుల అవస్థలు అన్ని ఇన్ని కావు.రాత్రి వేళల్లో వెలగాల్సిన విద్యుత్ దీపాలు కేవలం ఒంటిగంట వరకు మాత్రమే వెలిగి, ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. చుట్టూ పంట పొలాలు చెత్తాచెదారం కూడి ఉండడం సరైన రోడ్డు సౌకర్యాలు లేకపోవడం దీనికి తోడు విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో విషపురుగుల బెడద ఓపక్క, దొంగల భయం మరోపక్క కాలనీవాసులను వెంటాడుతున్నదని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇట్టి సమస్య పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పొంతన లేని సమాధానాలు చెప్పుతూ కాలం వెళ్ళదిస్తున్నారని కాలనివాసులు పేర్కొన్నారు.

**- రోడ్లు నిర్మించరూ.. పారిశుద్ధ్యం పాటించరూ..**

కాలనీలో ఇండ్ల మధ్య పిచ్చి మొక్కలు పెరిగిపోయి సరైన రోడ్ల వసతి లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని అలాగే కాలనీలో కనీసం పారిశుద్ధ్య పనులు సైతం చేపట్టడం లేదని దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న కాలనీలో మాత్రం సమస్యలు తీరడం లేదని పలుమార్లు రోడ్లు నిర్మించాలని 15 రోజులకు ఒకసారి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకెళ్లిన తమ కాలనీని పట్టించుకునే వారే కరువయ్యారని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులు పాటించకపోవడంతో గతంలో ఒక బాలుడు సైతం విష జ్వరాల బారిన వాడి మరణించడం జరిగిందని, అయినా గాని పాలకుల్లో చలనం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కాలనిలో ప్రజల కష్టాలు తీర్చే నాధుడు కరువయ్యారు.

**- పెండెల రవీందర్(కాలని వాసి)**



కాలనీలో ప్రజలు నిత్యం సమస్యలతో సతమత మవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఎన్నికలప్పుడు మాత్రమే కాలనీ ప్రజలు నాయకుల కు గుర్తుకొస్తారు,కానీ సమస్యలు పరిష్కరించేట ప్పుడు వారికి కాలని వాసులు గుర్తుకు రావడం లేదని, వీరికి తోడు అధికారులు సైతం సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలి. ఇంటింటికి నల్ల నీరు అందించాలి రోడ్లే నిర్మించాలి పారిశుధ్య పనులు వెంట వెంటనే చేపట్టాలి.

### ఉన్నతాధికారులు స్పందించాలి...

**- బన్న సంజీవ్(బీజేపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు)**



ఏళ్లు గడుస్తున్న మా ఇందిరా నగర్ కాలనీ వాసుల కష్టాలు తీరడం లేదు.జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధిక ారులు స్పందించి ఇందిరానగర్ కాలనీనీ పరిశీలించి,తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి. ప్రభుత్వాలు,అధికారులు మారుతున్న మా కాలనీలో సమస్యలు తీరడం లేదు. గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ గా మారినప్పటికీ,మా కాలనీవాసుల తలరాతలు మారడం లేదు. జిల్లా మంత్రి,కలెక్టర్, మున్సిపల్ అధికారులు, స్పందించి కాలనీలో సమస్యలు వెంటనే తీర్చాలి.

## ఎల్.ఎం.డి.పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### - 117 బైక్ లు, 07 ఆటోలు వాహనాలు స్వాధీనం

**సూర్య తిమ్మాపూర్**

ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీలో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు.పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 124 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 117 బైకులు, 07ఆటోలు ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే






డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అంతే కాకుండా షీ టీం, టి సేఫ్ యాప్ గురించి అవగాహనా కల్పించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత మరియు నేరాలను అరికట్టేందుకు , నేర పరిశోధనలో వాటి ప్రాముఖ్యతను వివరించగా , కాలనీ భద్రత కోసం నేను సైతం అంటూ , గ్రామ పెద్దలు 55 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని సీపీ తెలిపారు. స్టేట్ హైవే ను పక్కనే ఆనుకుని రామకృష్ణ కాలనీ ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీ తెలిపారు.రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం తో ప్రజలు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్ , ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్ , బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ , శ్రీలత , పుల్లయ్య , సరిలాల్, ఎల్.ఎం.డి.పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం స్పెషల్ బ్రాంచ్ (SB) కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు పోలీస్ కమీషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛ నంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లా డుతూ, నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందిం చగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధి కారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకట రమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్ , మాధవి, యాదగిరిస్వామి , వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కమిషన్ల రసమయి ఖబర్దార్..

**- బేషరతుగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు క్షమాపణలు చెప్పాలి..- అప్పటివరకు నీ వెంట పడతాం..**

**- నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం.. మేమేంటో చూపిస్తాం.. - తిమ్మాపూర్ కాంగ్రెస్ నేతల హెచ్చరిక..**

**సూర్య, తిమ్మాపూర్**

కమిషన్ల రసమయి బాలకిషన్ ఖబర్దార్ బిడ్డ.. వాట్సప్ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ందుకు వెంటనే మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లిసత్యనారాయణపై క్షమాపణలు చెప్పాలని తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పే వరకు విడిచిపెట్టబోమనీ, నియోజక వర్గంలో అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులుమాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేరు మరోసారి ఉచ్చరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా వ్యవహరించిన కాలంలో ప్రతి దానికి కమిషన్లు తీసుకున్న ఘనత రసమయి కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లికి క్షమాపణ చెప్పే వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. ఇంకోసారి వ్యక్తిగత దూషణలు దిగితే మాత్రం పరిస్థితులు వేరుగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి కొత్త తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డి గాని రాజు, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నగునూరు శ్రీనివాస్, పోలు రాము, రమేష్, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు కవ్వంపల్లి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కేంబ్రిడ్జ్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య - మానకొండూర్:**

మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు నూతన సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల వచ్చారు.విద్యార్థులు స్వతహాగా ప్రమిదలు తయారుచేసి దీపాలు వెలిగించారు. తర్వాత పాఠశాల కరెస్పాండెంట్ దుంపటి అంజలి ఆధ్వర్యంలో లక్ష్మి పూజ నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పర్వదినం ప్రాముఖ్యత గురించి వివరించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నరకాసురుని సత్యభామ వధించిన సందర్భంగా దీపావళి జరుపుకుంటామని తెలియజేశారు.దీపావళి టపాసులు కాల్చేటప్పుడు విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి బాణసంచా పేల్చి ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, సుధ, చందన,మౌనిక ,సువర్ణ ,నర్మద,మంజుల,సునంద ,కే. శ్రీనివాస్ తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసి జేఏసీ బంద్ కు మద్దతుగా భారీ మోటర్ సైకిల్ ర్యాలీ.

**- బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ఆధ్వర్యంలో.**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ జేఏసీ బంద్ కు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బీసీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 150 మోటర్ సైకిల్లు మండల కేంద్రం నుండి బయలుదేరి అన్ని గ్రామాలలో తిరుగుతూ బీసీ చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా చూడాలన్నారు.ఏ రాజకీయ పార్టీ ఐన, ఏ నాయకుడైన బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక విధానాలను అవలంబిస్తే రాజకీయంగా పాతర వేయడం ఖాయమన్నారు. బీసీల భవిష్యత్తు కోసం, జాతి అభివృద్ధి కోసం, ఆత్మ గౌరవం కోసం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈనెల 18న రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు విద్యా ఉద్యోగ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందులు పాటించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీ రామోజీ రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి తిరుపతి గౌడ్, మండల యూత్ అధ్యక్షులు గుడిసె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్, పెసరి శ్రీనివాస్, ముంజ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు శిరవేణి సంపత్, బరిగెల సదానందం, మూసాపూరి సంపత్, పెసరి మొగిలి, పిల్లి కొమురయ్య, కందుకూరి శ్రీనివాస్, బింగి రాజేంద్రప్రసాద్, గుడిసె ఓదేలు, కూన తిరుపతి, దంచనోజుచంద్రశేఖర్ ,మండల నాయకులు మూల శ్రీనివాస్, కూరల కిషోర్, చొప్పదండి సాయి, పొన్నం రాజు, నల్గొండ దశరథం, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం సభలో మహిళా సాధికారతపై అవగాహన

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ అర్బన్ మండలంలోని సంతోష్నగర్, మార్కండేయనగర్, శివనగర్ అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ మరియు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ సబిత, మెప్మా పీడీ స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలను శుక్రవారం సభలో తెలియజేసి తక్షణ పరిష్కారం పొందవచ్చని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సఫుర్ మహిళల కోసం ఉచిత ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే సివిల్ సప్లై డిపార్ట్మెంట్ వారు గుండ్లపల్లి ఎక్స్ రోడ్ దగ్గర్లో దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినారు. ఇట్టి 50 కింటాళ్ల పిడిఎస్ రైస్ ఎలాంటి అనుమతి లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న బెజ్జ రాజు పైన సివిల్ సప్లై అధికారి ఏ శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని గన్నేరువరం ఎస్సై తెలిపారు.

## యువతి ఆత్మహత్య

**సూర్య, గన్నేరువరం**

గన్నేరువరం మండలంలోని హన్మాజిపల్లి గ్రామానికి చెందిన బోయిని జ్యోతి (21) అనే యువతి పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిన్న రాత్రి పురుగుల మందు తాగిన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తల్లి బోయిని రజిత ఫిర్యాదు మేరకు తన కుమార్తె స్నేహితుడు ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేయడం వల్లే ఈ దారుణ ఘటన జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## సిపిఆర్ పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థినులకు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిసిసిటేషన్) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సూపర్ వైజర్ ఇమ్రాన్ ఆదేశాల మేరకు ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకస్మిక గుండెపోటు సందర్భంలో సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడే విధానాన్ని ఆయన వివరించారు. అపర సంజీవనిగా పిలిచే సిపిఆర్ ప్రక్రియను హై-క్వాలిటీగా ఎలా అందించాలో విద్యార్థినులకు తెలియజేశారు. ఈ సదస్సు ద్వారా గుండెపోటు వంటి అత్యవసర సందర్భాల్లో తక్షణ స్పందన యొక్క ప్రాముఖ్యతను గుర్తించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఎస్ఓ మాధవి, క్లాస్ టీచర్ సౌజన్య, 108 పైలట్ కాజా ఖలీల్ ఉల్లా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థినులకు ప్రాణ రక్షణ నైపుణ్యాలను నేర్పడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు.



## రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలి

**- ఎమ్మెల్యే సత్యనారాయణ**

**సూర్య, శంకరపట్నం**



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని మద్దతు ధర పొందాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలంలోని తాడికల్, కేశవపట్నం, గద్దపాక, కొత్తగట్టు గ్రామాల్లో సహకార సంఘాల ఆధ్వర్యంలో స్థాపించిన ఈ కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతులు దళారులపై ఆధారపడి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కేంద్రాలు రైతులకు ఆర్థికంగా, లాభదాయకంగా ఉంటాయని, న్యాయమైన ధరలతో వారి శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, జడ్పీటీసి మాజీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఏసిఎస్ఓ బుచ్చిబాబు, ఎస్ఐ అన్వర్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కింద రూ. 17.46 లక్షలు మంజూరు చేసినట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ చెక్కులను శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన లబ్ధిదారులకు అందజేశారు. 20వ విడతలో మంజూరైన ఈ నిధులు పేదలకు వైద్య సహాయం అందించే లక్ష్యంతో అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటి వరకు శంకరపట్నం మండలంలో సీఎంఆర్ఎఫ్ కింద 1005 మందికి రూ. 2,50,13,000 మంజూరైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, పేదలకు వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం నిరాటంకంగా కొనసాగుతోందని, ఇది అర్హులైన వారికి గొప్ప ఊరటనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీసీ బందు విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



నేడు జరగబోయే బీసీ బందు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మొలుమూరు శ్రీనివాస్ అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వవలసిందని, ఇది న్యాయమైన డిమాండ్ పార్టీలకు అతీతంగా రేపు పెట్రోల్ బంకులు, బ్యాంకులు, స్కూలు, వ్యాపారవేత్తలు, వాణిజ్య వేత్తలు, అందరూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని కోరారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**సూర్య,రాయికల్**

భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనిఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాయికల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన, ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు.గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై



జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడిందని, దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయని,ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న, ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టక పోవడం,అరెస్ట్ చేయక పోవడం దుర్మార్గమని అన్నారు.ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు .సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు.ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరా బాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు.అనంతరం తహసిల్దార్ నాగార్జున కు వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పాలేపు బాలరాజ్, లింగంపెల్లి రాజేష్,నిఘా రాజేష్,బిరుదుల హరీష్,రేవా వెంకటేష్,బిరుదుల శేఖర్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కోర్టులో సిపిఆర్ పై అవగాహన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయంలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని, సిపి ఆర్ వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ మాట్లాడుతూ... ప్రజల్లో ప్రాణ రక్షణ పట్ల అవగాహన పెంచడం ఎంతో అవసరమని, సిపిఆర్ పట్ల ప్రతి వారికి అవగాహన కలిగి ఉండేలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. అనంతరం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ... సిపిఆర్ విధానం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని, ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ప్రభుత్వం సిపిఆర్ వారోత్సవాలలో ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ప్రాంతంలో అవగాహన సదస్సులు నిర్వహించి వైద్యుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. హృదయ ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్య క్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జరీనా, డాక్టర్ తులసీదాస్, ఆరోగ్య బోధ కుడు పంజాల ప్రతాప్ గౌడ్, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరి అద్య, ఏరోళ్ల రమేష్, వైస్ ప్రెసిడెంట్ అధ్య, నూతల శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిపిఆర్ పై విస్తృత అవగాహన

**సూర్య, వీణవంక**



గుండెపోటు సమయంలో తక్షణ ప్రాథమిక చికిత్స (సిపిఆర్) యొక్క ప్రాముఖ్యత, అమలు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) వీణవంక వైద్య బృందం ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీణవంక యందు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ?కళాశాల ప్రిన్సిపల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వరుణ మాట్లాడుతూ గుండెపోటు, ఇతర కారణాల వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తి ప్రాణాలను కాపాడటంలో మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు, వైద్య సహాయం అందే లోపు సిపిఆర్ చేయడం ద్వారా మరణాల రేటును గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. డాక్టర్ వరుణ, వైద్య బృందం సిపిఆర్ మ్యానిక్విన్ (శిక్షణ బొమ్మ) ద్వారా కార్డియోపల్మనరీ రిససిటేషన్ విధానాన్ని ప్రత్యక్షంగా, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఎవరైనా అపస్మారక స్థితిలో ఉన్నట్లు గమనించిన వెంటనే వ్యక్తి శ్వాసను, స్పందనను పరిశీలించాలని, స్పందన లేకుంటే ఆలస్యం చేయకుండా వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, వైద్య బృందం వచ్చే వరకు సిపిఆర్ ను ప్రారంభించాలని సూచించారు. ?ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ తేజస్విని, ఆశా వర్కర్లతో పాటు కళాశాల గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు బి. రవీందర్, సి.హెచ్. భాస్కర్, ఓ. కత్తెరశాల, కె. శోభన్ బాబు, ఏ. జయపాల్ రెడ్డి, కె. కరుణ, పి. కల్పన, ఎం. శైలజ, ఎస్. స్వప్న, రాజశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సిజెఐ బిఆర్ గవాయిపై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నల్లజెండా నిరసన

**సూర్య, వీణవంక**



భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడ్డ వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వీణవంక మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వీణవంక ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద జరిగిన ఈ దాడి అనాగరికమైందని, ఇది కేవలం న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగా పరిగణించాలని అభిప్రాయపడ్డారు. ఈ దాడి సమస్త భారతీయులను, ముఖ్యంగా దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని పేర్కొన్నారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడాన్ని కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక, అహంకార పూరితంగా ఈ దాడికి తెగబడ్డారని ఆయన ఆరోపించారు. దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్ పై తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారికి కూడా శిక్ష పడేలా సమగ్రమైన, స్వతంత్ర దర్యాప్తును జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నియోజకవర్గం ఇంచార్జి వడ్డేపల్లి రమేష్, మండల ఇంచార్జి అంతడుపుల సంపత్, వీణవంక మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోరే అరుణ్, కండె మహేందర్, పులి ప్రకాష్, మారాముల్ల ప్రభు, కోలుగురి రమేష్, రాసపెల్లి పూర్ణ చందర్, దాసరపు నతీష్, దాసరపు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడికి ప్రయత్నించిన వ్యక్తి పై చర్యకు వినతి

**సూర్య, హుజురాబాద్**

చీఫ్ జస్టిస్ గవాయి పై న్యాయవాది కిషోర్ రాకేష్ పై చర్య తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం తహశీల్దార్ కే. కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ఆవరణ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ గవాయి పై దాడికి పాల్పడిన న్యాయవాది కిషోర్ రాకేష్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ జస్టిస్ పై దాడి చేయడం అనాగరికమైన చర్య అని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని అన్నారు. ఈ దాడిని రాజ్యాంగం పైన దాడిగా దళితులు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మారెపల్లి శ్రీనివాస్, రొంటాల రాజ్ కుమార్, మొలుగురి ప్రభాకర్, ముక్క రమేష్, ప్రియదర్శిని, మాడుగుల ఓదెలు, వేల్పుల విజయ్ కుమార్, ఎం. శ్రీనివాస్, జి. మధు తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన అవసరం

**- సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్**

**సూర్య, తిమ్మాపూర్**

న్యాయ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ అన్నారు. అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని డైట్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కే. వెంకటేష్ మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మోటార్ వెహికల్, బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో యాక్ట్ ఇలాంటి చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై అప్రమత్తతో మెలగాలని సూచించారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ చెరుకు ప్రద్యుమ్న కుమార్, డిఇఓ శ్రీరామ్ మొ%శీ%దయ్య, లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ఏ. కిరణ్ కుమార్, డైట్ కాలేజీ ఇబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని నిరసిస్తూ ఎమ్మార్వో కు వినతి

**సూర్య, గంగాధర**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడి నిరసిస్తూ గంగాధర మండల తహసీల్దార్ కు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగాధర రవి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చి నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి అలాగే దాడి వెనుకున్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్ పి ఎస్పి నాయకుడు చిలుముల రాజయ్య, దళిత నాయకులు ద్యావ శ్రీనివాస్, సంజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేష్ కు డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న పెంచాల సురేష్ కు డాక్టరేట్ పట్టా లభించింది. ఆయన నిట్ మేఘాలయ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో తన పి.హెచ్.డి పరిశోధనను డాక్టర్ శ్రావణ్ కుమార్ బండారి, ప్రొఫెసర్ వివి. మణి, ప్రొఫెసర్ ఎండి. సెల్వరాజ్ ల మార్గదర్శకత్వంలో అనలైటికల్ ప్రేమ్ వర్క్ పర్ఫార్మెన్స్ అనలైసిస్ ఆఫ్ ఇంటెలిజెంట్ రిఫ్లెక్టింగ్ సర్ఫేస్ ఎయిడెడ్ 6జి కమ్యూనికేషన్ సిస్టమ్స్ అనే అంశం పై తన పి.హెచ్.డి ని పూర్తి చేశారు. ఆయన 10 పరిశోధనా పత్రాలు ప్రచురించారు. సురేష్ కు డాక్టరేట్ రావడం పట్ల మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కార్యదర్శి వి. సతీష్ కుమార్, డైరెక్టర్, డాక్టర్ కే. శంకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్, రిజిస్ట్రార్ రాజేశ్వర రావు లు అభినందించారు.

## అంత్యోదయ సిద్ధాంతం స్ఫూర్తితో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**సూర్య, జగిత్యాల**



బూజుపట్టిన మావో సిద్ధాంతాలను వదిలి పెట్టి భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతం అయిన అంత్యోదయ ఏకాత్మ మానవతావాదం అనే సిద్ధాంతం పట్ల ఆకర్షితులు అయ్యి నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని ఇప్పటికైనా తుపాకీ గొట్టంతో రాజ్యాధికారం సాధ్యం కాదని ప్రజాస్వామ్య పద్ధతిలోనే రాజ్యాధికారం సాధ్యం అని ఆలోచించుకొని తుపాకులు వదిలి రాజ్యాంగాన్ని చేతపట్టి తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతామని ప్రకటించడం శుభపరిణామం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి స్వతంత్ర ఫలాలు అందజేయడంలో వైఫల్యం చెందడం నక్సలైట్ సిద్ధాంతం మా సిద్ధాంతం ఒక్కటేనని నక్సల్స్ మాకు సోదరులేనని ప్రకటించిన బిఆరెస్ సిద్ధాంతాలు నచ్చకనే నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులు అయ్యి వామపక్ష భావజాలం ఉన్న దేశాలు సైతం భారతదేశంతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటుంటే నక్సల్స్ సైతం ఆలోచించారని అన్నారు. కాంగ్రెస్ 65 ఏళ్ల పాలనలో గిరిజన గ్రామాలకు గ్రామాలకు ఆదివాసి తండాలకు కనీస సౌకర్యాలు కల్పించలేదని మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాకనే భారతదేశంలోని 18 వేల ఆదివాసి తండాలకు గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు, రవాణా,విద్యుత్,తాగునీరు,సాగునీటి సరఫరా మొదలైనవి ఏర్పాటు చేశారన్న విషయం మావోయిస్టులు గ్రహించి ప్రజాస్వామ్యం రాజ్యాంగం మీద నమ్మకం ఏర్పడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని అన్నారు.కానీ నేడు రాజ్యాంగాన్ని చేతబూని రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి మావోయిస్టుల లొంగుబాటు చెంపపెట్టు లాంటిదని అన్నారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్న పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. . మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, సీనియర్ నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇంచార్జి బొల్లరపు దివాకర్, ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, విద్యార్థులు, నవీన్, రాజేష్,పవన్,కల్యాణ్,రాజు,శశి,వంశీ,అనిల్,అర వింద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిసి రిజర్వేషన్ల కోసం రాష్ట్రవ్యాప్త బంద్

**సూర్య, శంకరపట్నం**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఒత్తిడి తీసుకురావడానికి శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిందని బిసి ఐక్యవేదిక జేఏసి నేత అభిలాష్ గౌడ్ బొంగోని తెలిపారు. ఆయన మాటాడుతూ నేడు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బంద్‌లో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కొందరు కోర్టుల్లో అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లు, పెట్రోల్ బంకులు, వీధి వ్యాపారులు, బ్యాంకులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని, వాహన డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బిసి సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు శాంతియుతంగా రోడ్లపై నిరసన తెలపాలని, వారి జెండాలు, కండువాలతో బంద్‌లో పాల్గొనాలని కోరారు.

## ట్రామా కేసుల్లో ప్రతి నిమిషం విలువైనదే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ట్రామా కేసుల్లో ప్రతి నిమిషం విలువైనదే నని సెకన్లలో తీసుకునే వేగవంతమైన నిర్ణయం, సరైన వైద్యసహాయం రోగి ప్రాణాన్ని కాపాడగలదని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు అన్నారు. వరల్డ్ ట్రామా డే సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలోని శివ సాయి హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ట్రామా డే ద్వారా ప్రజల్లో ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించడం, ప్రమాదం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా సమయానికి వైద్య సహాయం పొందడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడమే మా లక్ష్యం అన్నారు. మెడికవర్‌లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన బృందంతో, అన్ని విభాగాల (న్యూరో, ఆర్థో, సర్జరీ) సమన్వయంతో 24/7 వేగవంతమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఆసుపత్రికి తీసుకువస్తే వేగంగా రికవరీతోపాటు ప్రాణాలను సులభంగా కాపాడడం సాధ్యపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ ఫిజీషియన్ సత్యనారాయణ, న్యూరో సర్జన్ రాజీవ్ రెడ్డి, క్రిటికల్ కేర్ నిపుణులు ఉపేందర్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్లు వేణుగోపాల్, రాకేష్, మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్ , సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిసి బంద్‌కు మద్దతివ్వండి

**- అడిచెర్ల రాజు**

**సూర్య, వీణవంక**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఈనెల 18న(శుక్రవారం) తెలంగాణ బిసి జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే బిసి బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు పార్టీలకతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, గత సాధారణ ఎన్నికల్లో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ తరపున రేవంత్ రెడ్డి ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చట్టపరంగా రిజర్వేషన్ ఇవ్వకుండా, లొసుగులతో కూడిన జీవో విడుదల చేసి బడుగు, బలహీన వర్గాల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ బంద్‌ను పాటించి, బిసి లపై కపట ప్రేమ చూపించే నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు.

## శస్త్ర చికిత్సలో రోగిని కాపాడడంలో మత్తు వైద్యం కీలకం

**- ఘనంగా అనస్తీషియా దినోత్సవం**

**సూర్య హుజురాబాద్**



శస్త్ర చికిత్స సమయంలో రోగిని కాపాడడంలో ఆధునిక వైద్యంలో మత్తు వైద్యం కీలక పాత్ర పోషిస్తుందని మత్తు వైద్య నిపుణులు డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ అనస్తీషియా దినోత్సవంను వైద్యులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శస్త్ర చికిత్సలు అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడడంలో అనస్తీషియా నిపుణుల సేవలు అత్యంత అవసరమన్నారు. మత్తు వైద్య విధానం ఆవిష్కరణ తర్వాత శస్త్రచికిత్సల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. అనస్తీషియా అనేది కేవలం నొప్పిని తెలియకుండా చేయడమే కాదు, క్లిష్టమైన ఆపరేషన్లలో రోగి యొక్క ప్రాణాలను కాపాడే శక్తివంతమైన సాధన అన్నారు. మత్తు డాక్టర్లు కేవలం ఆపరేషన్ థియేటర్‌కే పరిమితం కాకుండా ఐసీయూ, అత్యవసర విభాగాల్లోనూ క్రిటికల్ కేర్ సేవలు అందిస్తారని అన్నారు. అనంతరం పలువురు వైద్యులు డాక్టర్ నారాయణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ?ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సోమశేఖర్, ?తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఉమా, గ్లోరీనా, రెజీయన, జ్యోతి, సునీత, శివ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బరిలో న్యాయవాది అల్లే వనిత

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన యువ మహిళా న్యాయవాది అల్లె వనిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష బరిలో ఉండి పిసిసి పరిశీలలకు రాజా, జైకుమార్ సమక్షంలో ఆమె నామినేషన్ దాఖలు చేశారు. అధికార పార్టీలో మహిళా ప్రాధాన్యత ఇస్తున్న సందర్భంలో నామినేషన్ దాఖలు చెయ్యడం జరిగిందని ఆమె అన్నారు. కార్యకర్తలు అందరూ మద్దతు తెలుపాలని ఆమె కోరారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపడుకుంట్టామని ఆమె అన్నారు.



## ప్రతి ఒక్కరికీ సీపీఆర్ పై అవగాహన తప్పనిసరి.

**- 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్**

**సూర్య జగిత్యాల**

ప్రతి ఒక్కరికీ సీపీఆర్‌పై అవగా హన తప్పనిసరిగా ఉండాలని 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో జిల్లా పరిషత్ హైస్కూల్ లో 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ ఆధ్వర్యం లో పాఠశాలలోని 9వ, 10వ తరగతి విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కల్పించారు. అనుకోని అత్యవసర పరిస్థితుల్లో గుండె ఆగిపోయిన వ్యక్తిని సీపీఆర్ చేయడం ద్వారా ఏ విధంగా బతికించవచ్చో తెలిపారు. సీపీఆర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేశారు. సీపీఆర్ అంటే కార్డియో పల్మనరీ రిససిటేషన్ అనగా గుండె ఆగిపోయిన వ్యక్తి ప్రాణాలను కాపాడే ఒక మార్గం. ఇది వారి గుండెను పునఃప్రారంభించడానికి, వారి రక్త ప్రసరణను కొనసాగించడానికి చేసే ప్రయత్నం నేటికాలంలో అకస్మాత్తుగా వస్తున్న గుండె సంబంధిత కార్డియాక్ అరెస్టులను ఎదుర్కొన్న వారిని సకాలంలో కాపాడేందుకు కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సీపీఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనిఅన్నారు. .సీపీఆర్ అనేది కార్డియాక్ అరెస్టులను ఎదుర్కొం టున్న వ్యక్తుల ప్రాణాలను కాపా డడానికి సీపీఆర్ అనే లైఫ్ సేవింగ్ టెక్నిక్ ఉపయోగపడుతుంద న్నారు. ఇది ప్రథమ చికిత్స లాంటి దని, ప్రాణాలను నిలుపు తుందని, ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనే జర్ ఆశోద ఐలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు జి శ్రీదేవి, ఎం శ్రీలత,ఎ గంగయ్య, షబానా,ఎం ప్రవీణ్, ఎండి షకీల్, ఎం ప్రభాకర్,ఎన్ అనుజ,కె మనోహర్, ఈ కిరణ్,ఎ పవన్ కుమార్ మరియు 108 సిబ్బంది వేణు,విజయ్,చంద్రశేఖర్,రాజు, శ్రీనివాస్,నరేష్ పాల్గొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేద్దాం.

**- బీసీల ఐక్యతను చాటుదాం!**

**సూర్య కోనరావుపేట**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆదేశాల మేరకు, జిల్లా కార్యదర్శి నూనె మల్లేష్ యాదవ్ బీసీలందరిని ఉద్దేశించి నేడు జరగనున్న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్లు భిక్ష కాదు, ఇది మన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9పై హైకోర్టు స్టే విధించడం, అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ వెనక్కి తీసుకోవడం బీసీలకు పెద్ద ద్రోహమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాధవరెడ్డి కేసులో ప్రభుత్వం సమర్థవంతంగా వాదించడంలో విఫలమైందని, ఇది బీసీలను మోసం చేసే కుట్రలో భాగమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి, ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బంద్‌కు అన్ని బీసీ వర్గాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలుపి బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## చెన్న కేశవ నాథ స్వామి ఆలయం లో తహసిల్దార్ పూజలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని పురాతన దేవాలయం గుడికోట శ్రీ చెన్నకేశవ నాథ ఆలయంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు సాయి సుధీర్ శర్మ ఆలయ చరిత్ర గురించి వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు తహశీల్దార్ ను, ఆర్ఐ పద్మయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్,సభ్యులు ఏనుగందుల శ్రీనివాస్,బత్తిని నిరంజన్,సంకోజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్" పాఠశాలలో ముందస్తు "దీపావళి సంబరాలు"

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా దీపావళి ప్రత్యేకతను గురించి విద్యార్థులకు చిన్నారులకు వివరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రత్యేకమైన ముగ్గులను వేసి దీపాలంకరణ చేశారు. చిన్నారులు వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేసిన

# కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంటు సభ్యులు, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు పక్రుద్దీన్,రామ్,




కేతువురి వెంకటేష్,ఎంఏ బాసిత్ నియోజక వర్గంలోని సుమారు 800 మంది నాయకులు కార్యకర్తలతో దరఖాస్తును అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేసినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బంద్ విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం తలపెట్టిన బంద్ విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బందుకు కాంగ్రెస్ పక్షాన పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపడం జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్టు స్టే రావడం బాధాకరమన్నారు. ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్‌కు పీసీసీ అధ్యక్షుడు కూడా సంఘీభావం తెలిపారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.

## అన్నవరం దేవేందర్ రాసిన "అట్లనే" కవితా సంపుటి ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**

అన్నవరం దేవేందర్ రాసిన "అట్లనే" కవితా సంపుటిని డా. బిఆర్ అంబేద్కర్ ఓవెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ సర్ ప్రొ. ఘంటా చక్రపాణి ఆవిష్కరించారు. డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మరియు జీవగడ్డ మిత్రులు ఆద్వర్యంలో చావడి వేదిక ద్వారా శుక్రవారం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ మేము ఈ రోజు ఇక్కడ నిలబడడానికి కారణం జీవగడ్డ పత్రికనే అని తెలిపారు.సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ మాట్లాడుతూ దేవేందర్ తెలంగాణ చరిత్రను తన కవిత్వంలో రాసారని తెలిపారు. జీవగడ్డ లేకపోతే మేము లేమని పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు కె. శ్రీనివాస్ దేవేందర్ తెలంగాణ భాషా నుడికారంలో సరళంగా కవిత్వం రాసారన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్ రజని అధ్యక్షత వహించగా జీవగడ్డ మిత్రులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎల్వీకే రెడ్డి, ప్రముఖ కవి అందెశ్రీ, సంగిశెట్టి శ్రీనివాస్, గాజుల శ్యామ్ ప్రసాద్ లాల్, పొన్నం రవిచంద్ర , జ్వలిత, పిట్టల రవీందర్, వైయస్ శర్మ, ఎలగందుల రవి, చందు శివన్న, మంగళహారపు లక్ష్మణ్, ఆవునూరు సమ్మయ్య, తదితర కవులు ప్రతిభను హాజరయ్యారు.యూనివర్శిటీ డైరెక్టర్స్ , డీన్స్, టీచింగ్, నాన్ టీచింగ్ ప్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అన్నవరం దేవేందర్ పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించారు.



## ప్రజాస్వామ్య పద్ధతితోనే రాజ్యాధికారం సాధ్యం

**సూర్య పెగడపెల్లి**




మావోయిస్టుల సిద్ధాంతాలను వదిలి ప్రజాస్వామ్య పద్ధతితోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం శుక్రవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు . బూజుపట్టిన మావో సిద్ధాంతాలను వదిలి పెట్టి భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతం అయిన అంత్యోదయ ఏకాత్మ మానవతావాదం అనే సిద్ధాంతం పట్ల ఆకర్షితులు అయ్యి నక్సలైట్లు జన జీవన స్రవంతిలో కలుస్తున్నారని, ఇప్పటికైనా తుపాకీ గొట్టంతో రాజ్యాధికారం సాధ్యం కాదని ప్రజాస్వామ్య పద్ధతిలోనే రాజ్యాధికారం సాధ్యమని ఆలోచించుకొని, తుపాకులు వదిలి రాజ్యాంగాన్ని చేతపట్టి తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతామని ప్రకటించడం శుభపరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి స్వతంత్ర ఫలాలు అందజేయడంలో వైఫల్యం చెందడం, నక్సలైట్ సిద్ధాంతం మా సిద్ధాంతం ఒక్కటేనని నక్సల్స్ మాకు సోదరులేనని ప్రకటించిన, బీఆరెస్ సిద్ధాంతాలు నచ్చకనే నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులు అయ్యి వామపక్ష భావజాలం ఉన్న దేశాలు సైతం భారతదేశంతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటుంటే నక్సల్స్ సైతం ఆలోచించారని అన్నారు. కాంగ్రెస్ 65 ఏళ్ల పాలనలో గిరిజన గ్రామాలకు ఆదివాసి తండాలకు కనీస సౌకర్యాలు కల్పించలేదని, మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాకనే భారత దేశంలోని 18 వేల ఆదివాసి తండాలకు గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాలు అయిన రోడ్లు, రవాణా,విద్యుత్,తాగునీరు,సాగునీటి సరఫరా మొదలైనవి ఏర్పాటు చేశారన్న విషయం మావోయిస్టులు గ్రహించి ప్రజాస్వామ్యం రాజ్యాంగం మీద నమ్మకం ఏర్పడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని అన్నారు.కానీ నేడు రాజ్యాంగాన్ని చేతబూని రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి మావోయిస్టుల లొంగుబాటు చెంపపెట్టు లాంటిదని అన్నారు.

## అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని డికొన్న లారీ

**సూర్య గంగాధర**



గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఓ లారీ అదుపు తప్పి విద్యుత్ స్తంబానికి డికొన్న సంఘటన చోటుచేసుకొంది. ఎస్సై వంశీకృష్ణ వివరాల ప్రకారం రాధా రాణి రోడ్ లైన్స్ ట్రాన్స్ ఫోర్ట్స్ సంస్థకు చెందిన హర్యానా రాష్ట్రానికి చెందిన హెచ్ ఆర్ 38 ఎఫ్ 9263 అనే నెంబర్ కలిగిన ఒక పెద్ద కంటైనర్ దారి తెలియక అదుపు తప్పి అచ్చంపల్లి నుండి ఘర్షకుర్తి వైపు వస్తూ రోడ్ పైన ఉన్న కరెంట్ వైర్స్ ను తెంపుకుంటు వెళ్లి కల్వకోట సత్యనారాయణ ఇంటి గోడను బలంగా ఢీకొట్టిందన్నారు.దానితో గోడ పూర్తిగా ధ్వంసం అయ్యి పక్కనే ఉన్న విద్యుత్ స్థంభంను కూడా డికోట్టడంతో స్తంభం పూర్తిగా విరిగి విద్యుత్ స్తంభం, వైర్లు ధ్వంసమై భారీ నష్టం జరిగినట్లు తెలిపారు. లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. సమయంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు తెలిపారు. వివరాలు తెల్సుకోగా అతని పేరు సబీర్ గా తెలిసింది డ్రైవర్‌ను బయటకు తీసి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యుత్ స్థంభం విరిగిపోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు.కార్భాయక్రమంలో బాగంగా విద్యార్థులు పిండి,మట్టితో ప్రమిదలు వత్తులు తయారుచేసి,సొంతంగా దీపాలు వెలిగించడం జరిగింది.వివిధ రకాలైన పూలు,కాగితాలతో దీపావళికి సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్ తయారుచేసి,పాఠశాల ఆవరణ అందంగా ముస్తాబు చేశారు.విద్యార్థులు దీపావళి యొక్క గొప్పతనాన్ని ఉపన్యాసం ద్వారా మిగతా విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీపావళి అనేది చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ముఖ్యమైన పండుగనీ,సాధారణంగా ఐదు రోజుల పండుగ, ఇందులో దీపాలను వెలిగించడం,బాణసంచా కాల్చడం,లక్ష్మీ పూజ చేయడం వంటి సంప్రదాయాలు ఉంటాయన్నారు. శ్రీరాముడు వనవాసం తరువాత అయోధ్యకు తిరిగి రావడాన్ని,నరకాసురుడిపై శ్రీకృష్ణుడి విజయాన్ని, లక్ష్మీదేవి ఆవిర్భావం వంటి అనేక పురాణ గాథలకు ఈ పండుగతో సంబంధం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు, ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్ రావు,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ రాష్ట్ర బంద్ కు దళిత హక్కుల సంపూర్ణ మద్దతు

**సూర్య పెగడపల్లి**



రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధు పిలుపుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రధాన కూడలిలో కార్యకర్తల సమావేశంలో భూమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర బీజేపీ అధికార ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయితే విద్యార్థులకు, రాజకీయ నిరుద్యోగులకు, నిరుద్యోగ యువతి యువకులకు పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని,బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. బీసీ బందుకు దళిత కుల పోరాట సమితి ప్రత్యక్షంగా పాల్గొంటుందని బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ నాయకులు శనిగారపు ప్రవీణ్, రాచర్ల సురేష్, గర్వందుల రాజశేఖర్, జుట్టు శేఖర్, సిగిరి రాజకుమార్, సిపెల్లి బాబు, పాదం కొమురయ్య, బైర రాజయ్య,తోడేటి సంజీవ్, మహమ్మద్ నబి, బొమ్మన సతీష్, జూపాక అరవింద్, ఆవుల తిరుపతి. బొమ్మెన రవి, ఎండి మౌలానా. బొమ్మన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీవిద్యార్థులు అందరూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.విద్యార్థినీ విద్యార్థులు అందరూ దీవాలి ఆకృతిలో కూర్చొని చూపరులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ దీపావళి అంటే 'దీపాల వరుస' అర్థం అని,ఇది వెలుగుల పండుగ,ఈ పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందనీ అన్నారు.పౌరాణిక కథనాల ప్రకారం, 14 సంవత్సరాల వనవాసం తర్వాత శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చినందుకు ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారనీ,దీనిని శ్రేయస్సు,సంపద దేవత అయిన లక్ష్మీ దేవికి గౌరవంగా కూడా జరుపుకుంటారు అని అన్నారు.దీపావళికి ముందు, ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని,రంగురంగుల లైట్లతో,రంగోలిలతో అలంకరిస్తారనీ,ఈ పండుగ సమయంలో ప్రజలు కొత్త వస్త్రాలు ధరించి,పండుగ ప్రధాన రోజున కుటుంబాలు కలిసి లక్ష్మీ దేవిని పూజిస్తారనీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.సంతోషాన్ని,ఐక్యతను పెంచడానికి బాణసంచా కాలుస్తారనీ,బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, అప్సర్,షారు, సంజన,ఇందుజా,రజిత మమత,సాయి హర్ష ,మంజుల,స్రవంతి,కవిత,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# కేవికె రామగిరిఖిల్లా ఆధ్వర్యంలో పోషణ్ వాటికాపై అవగాహన శిక్షణా కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పోషణ్ వాటికా కేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా రామగిరిఖిల్లాలోని కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ %-% సాగు పద్ధతులు, పోషక విలువలు అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖతో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అండ్ హెడ్ డా. ఎ. శ్రీనివాస్ అంగన్వాడీ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ వాటికా స్థాపన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పెద్దపల్లి జిల్లాకు ఆదర్శంగా 15 ఆంగన్‌వాడీ కేంద్రాలను కృషి విజ్ఞాన కేంద్రం తీసుకుని నమూనా పోషణ వనాలుగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. డా. వై. వెంకన్న పురాతన కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయల సాగు పద్ధతులు మరియు ప్రస్తుత పరిస్థితుల్లో వాటి మార్పు గురించి వివరించారు.డా. బి. భాస్కర్ రావు అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు విధానం, పంట సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా వివరించారు. డా. కిరణ్ పిల్లి కిచెన్ గార్డెన్ల మట్టి నిర్వహణ మరియు వంటగదిలో మిగిలిన వ్యర్థాలను నేలలో కలిపి దానిని శక్తివంతంగా మార్చే విధానం గురించి వివరించారు. డా. బి. నవ్య కూరగాయల పోషక విలువలు, వాటిని గర్భిణీ స్త్రీలు మరియు 0%-%6 సంవత్సరాల పిల్లలకు సరైన పద్ధతిలో అందించే విధానం గురించి వివరించారు.అలాగే పిల్లలు మరియు గర్భిణీ స్త్రీల కోసం ఆహారపు సమతుల్య పళ్ళెం (మీల్ ప్లేట్ ) మరియు ఆహారపు సమయ పట్టిక (టైమ్ టేబుల్) గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓలు పుష్పలత(మంథని), సంపద కుమారి (పెద్దపల్లి), ఆలేఖ్య (రామగుండం), పెద్దపల్లి, రామగుండం మరియు మంథని మండలాలకు చెందిన మొత్తం 90 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులు, క్లస్టర్ స్థాయి సీడీపీఓ సూపెర్వైసోర్స్ మరియు మంథని, రామగుండం, పెద్దపల్లి పాల్గొన్నారు.

## సిజెఐపై దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్

**- దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలంటూ డిమాండ్**

**సూర్య కోనరావుపేట**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ డిమాండ్ చేశారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం, ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా యెలగందుల బిక్షపతి మాట్లాడుతూ... సిజెఐపై జరిగిన దాడి కేవలం వ్యక్తిగత దాడి కాకుండా, దేశ దళిత సమాజం మరియు భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని అన్నారు. కులదురహంకారంతో కూడిన ఈ చర్యలను ప్రభుత్వం తీవ్రంగా తీసుకుని నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్, విహెచ్పీఎస్ మండల కన్వీనర్ వాలియనాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు కుమ్మరి రవి, జింక శ్రీనివాస్, కలికోట చంద్రయ్య, అక్కనపెల్లి సురేష్, బోల్లె దేవయ్య, మల్యాల మనోజ్ కుమార్, అంకమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టియుసి ఉద్యమం

**-సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం నరసింహారెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో కార్మిక సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టియుసి ఉద్యమం చేస్తుందని ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం. నరసింహారెడ్డి అన్నారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో అర్జీ%-%3 ఏరియా ఓసిపి%-%1 గేట్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం. నరసింహారెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది. అయితే వారికి సంబంధించి అనేక సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని, సురక్షిత పని వాతావరణం, మెరుగైన ఆరోగ్య సేవలు, బదిలీలలో పారదర్శకత %-% ఇవన్నీ వెంటనే పరిష్కరించాల్సిన అత్యవసర అంశాలు అని తెలిపారు. అలాగే, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐఎన్టియుసి నిరంతరం పోరాడుతోందని, అవసరమైతే బలమైన ఆందోళనలకూ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో పలువురు ఐఎన్టియుసి నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేటి బంద్ ను విజయవంతం చేయాలి

**- బీసీ సంఘాల ఐక్య వేదిక పిలుపు**

**సూర్య కరీంనగర్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కరీంనగర్ జిల్లా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.వ్యాపార సంస్థలు వారు కూడా సానుకూలంగా స్పందించి బంద్ కు సహకరిస్తామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ పై హైకోర్టు స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని బీసీ సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లేని పక్షంలో బీసీ ల పక్షాన తీవ్ర ప్రతిఘటన ఉంటుందని తెలిపారు.బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి నేతలు హైకోర్టులో కేసు వేసి స్టే తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 18 న రాష్ట్ర వ్యాప్త బంద్ కి పిలుపు నివ్వడం జరిగిందని ఇట్టి బంద్ కు జిల్లా లోని అన్ని విద్యా వ్యాపార సంస్థలు,ఆర్టిసి వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు ఎన్నం ప్రకాష్, అది మల్లేశం, కేశిపెద్ది శ్రీధర్ రాజు, నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజు, రంగు సంపత్ గౌడ్, దొగ్గలి శ్రీధర్, మంతెన కిరణ్, శనగొండ వాసు, మదాసు సంజీవ్, నారోజు రాకేష్ చారి, సిరిశెట్టి రాజేష్, గాలి రవి యాదవ్, పురుషోత్తం ఆశిష్ గౌడ్, పెంట శ్రీనివాస్, నితిన్, గంగిపెల్లి అరుణ, కొత్తకొండ జ్యోతి, దేవరకొండ సంతోషి, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు... పేదల ఇంటి కలను నెరవేర్చే పథకం

**- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు 15మంది నిర్వహించిన ఇంటికి భూమి పూజ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, ఆర్జీ-3 ఏరియా ఐఎన్టీయూసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్ లు పాల్గొని మాట్లాడారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక మంది నిరుపేదలకు ఇంటి కల నెరవేరుతోంది. ప్రభుత్వమే ఇల్లు కట్టేందుకు డబ్బు ఇచ్చి వారికీ భరోసా ఉండేలా చేస్తోంది. ఈ పథకం వల్ల పేదలు తలదాచుకునే ఓ ఇంటిని కలిగి, గౌరవంగా జీవించగలుతారని అన్నారు. ఈ పథకాన్ని గ్రామగ్రామాన అమలు చేయడంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎంతో శ్రమిస్తున్నారు. పేదల అవసరాలను అర్థం చేసుకుని, వారి కలలను నెరవేర్చే విధంగా నిధులు మంజూరు చేయించడంలో ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.లబ్ధిదారుల తరపునా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇల్లు కల మాత్రమే కాదు జీవితం మార్చే ఆస్తి అన్నదానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబు మార్గదర్శకంగా నిలిచారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ రెండ్ల క్రిష్ణమూర్తి, సీనియర్ నాయకులు వేముల వెంకటేశం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ముందస్తు దీపావళి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ పట్టణం లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో పిల్లల ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా పలు పాఠశాలలో దీపావళి పండుగ విశిష్టతను పిల్లలకు వివరించడమే కాకుండా పాఠశాల ఆవరణలో ముగ్గులు వేసి దీపాలను వెలిగించి టపాకాయలు కాల్చారు. టపాకాయలు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రమాదాలు జరుగుతాయని పిల్లలకు వివరించారు.

## బిసి బందును విజయవంతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**

42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బిసి జేఏసి ఇచ్చిన బందును విజయవంతం చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కోరారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించి బంద్ ను విజయవంతం చేయడానికి కార్యాచరణ రూపొందించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు కార్యాలయాలు సినిమా థియేటర్లు బందు ను పాటించి సహకరించాలన్నారు. కాగా ఈ బందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ప్లేడేలు,పీ.హెచ్.డీల బహిష్కరణకు అధికారులు సిద్ధం

**- పీ.ఆర్.పీ ఎఫెక్ట్...**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పీ.ఆర్.పీ ఎఫెక్ట్ ప్రారంభమైంది. 'చేతి' మాయజాలం... అటకెక్కిన అధికారుల పి.ఆర్.పి ఫైల్,దసరా పోయిందోచ్. ..దీపావళి వచ్చిందోచ్...అధికారులకు ఎదురుచూపులే...దిక్క అనే కథనం శుక్రవారం ప్రచురించడం జరిగింది. దీనిపై అధికారులలో కదలిక ప్రారంభమైంది. ఏకంగా ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్టులో ప్లేడేలు, పీహెచ్డీలు బహిష్కరిస్తామని ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ క్రమంలో అధికారుల పి.ఆర్.పి పై తీవ్రమైన చర్చ జరుగుతుంది. వాట్సప్ గ్రూపులలో అధికారులు తమ అభిప్రాయాలను వెలబుచ్చుతున్నారు.ఎక్కువ శాతం అధికారులు కచ్చితంగా ఆందోళనలు చేపట్టాలని కోరుతున్నారు.

## జిల్లాస్థాయి ఫుట్ బాల్ పోటీలకు జంగిలి మనీ మోక్ష.

**సూర్య, సెంటినరీ కాలనీ**



జిల్లా సాయి అండర్ 14%-%17 ఫుట్ బాల్ పోటీలకు జంగిలి మనీ మోక్ష అనే విద్యార్థిను ఎంపికయ్యారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జంగిలి రమేష్ కూతురు ఆర్ ఎఫ్ సి ఎల్ లో శ్రీ చైతన్య పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఎనిమిదవ కాలనీ సింగరేణి స్కూల్ మైదానంలో ఫుట్ బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్ కు భారీ ఎత్తున విద్యార్థులు విద్యార్థులు రాగా ఇందులో గోల్ కీపర్ గా జంగిలి మని మోక్ష ఎంపికయ్యారు. త్వరలో పెద్దపెల్లి జిల్లా స్థాయి పోటీల్లో ఆమె గోల్ కీపర్ గా ఎంపికైంది. మనీ మోక్ష ఎంపిక పట్ల తోటి పోలీసు సిబ్బంది ఎస్సై కొట్టే ప్రసాద్ ఏఎస్ఐలు ఖలీల్ ఖాన్ రహీం తో పాటు బాబన్న తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న ఎస్ఐ రాజు.

**- అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు - ఎస్సై కే రాజు..**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం మోతే వన్నారం వాగు ప్రాంతాల నుండి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం రామడుగు ఎస్.ఐ కె.రాజు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ల పై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తవ్వి రవాణా చేయడం చట్ట విరుద్ధమని ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పార్కిన్సన్ రోగులకు ఆశగా నిలుస్తున్న యశోదా ఆసుపత్రి

# డీబీఎస్ చికిత్సతో సమస్యలకు దీర్ఘకాలిక ఉపశమనం

### - సీనియర్ న్యూరో సర్జన్ డిబిఎస్ స్పెషలిస్ట్ డాక్టర్ రాజేష్ అలుగోలు

**సూర్య కరీంనగర్**

ఆధునిక వైద్య సాంకేతికతలో మరో మైలురాయిగా హైదరాబాద్ యశోదా ఆసుపత్రి పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (%ణదీూ%) చికిత్సను విజయ వంతంగా అందిస్తోంది. ఈ చికిత్స ద్వారా మందులతో నియంత్రణ పొందని కంపు, గట్టిపడటం, కదలికల లోపం వంటి సమస్యలకు దీర్ఘకాలిక ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు వెల్లడించారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోదా ఆసుపత్రి సీనియర్ న్యూరో సర్జన్ డిబిఎస్ స్పెషలిస్ట్ డాక్టర్ రాజేష్ అలుగోలు మాట్లాడుతూ "డీబీఎస్ చికిత్స పార్కిన్సన్ రోగుల జీవిత ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఈ సాంకేతికత ద్వారా మెదడులోని నిర్దిష్ట ప్రాంతాల్లో సూక్ష్మ ఎలక్ట్రోడ్లు అమర్చి, మెదడు సంకేతాలను నియంత్రణలోకి తెచ్చి, శరీర కదలికలను సమతుల్యం చేయగలుగుతాం" అని అన్నారు. అనేక మంది పార్కిన్సన్ రోగులు దీర్ఘకాలికంగా మందులు వాడటం వలన సైడ్ ఎఫెక్ట్స్‌తో ఇబ్బంది పడుతుంటారని, అలాంటి




వారికి డీబీఎస్ ఉత్తమ పరిష్కారంగా మారుతోందని ఆయన వివరించారు. ప్రస్తుతం యశోదా ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన న్యూరో సర్జన్ బృందం ఆధ్వ ర్యంలో ఈ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి అని అన్నారు. ప్రస్తుతం పార్కిన్సన్ వ్యాధికి పూర్తిస్థాయి నివారణ లేకపోయినా, మందులు మరియు శస్త్రచికిత్సల ద్వారా లక్షణాలను నియంత్రించి జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చు. మందులు ప్రారంభ దశల్లో సహాయపడతాయి, కానీ వ్యాధి పురోగమిస్తుండగా వాటి ప్రభావం తగ్గుతుంది. అలాంటి సందర్భాల్లో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (%ణదీూ%) అనే ఆధునిక శస్త్రచికిత్స పద్ధతి ఆశాజనక ఫలితాలను ఇస్తోంది. %ణదీూ% విధానంలో మెదడులో నిర్దిష్ట భాగాల్లో సూక్ష్మ ఎలక్ట్రోడ్లు అమర్చబడతాయి. ఇవి ఛాతీలో అమర్చిన చిన్న పరికరానికి అనుసంధానమై, మెదడు చర్యలను సమతుల్యం చేయడానికి విద్యుత్ ఇంపల్స్‌లు పంపిస్తాయి. దీని ఫలితంగా రోగుల్లో కంపు, గట్టిపడటం, చలనంలో ఆటంకం వంటి లక్షణాలు గణనీయంగా తగ్గుతాయి. యశోదా ఆసుపత్రి పార్కిన్సన్ , చలన రుగ్మతల పరిశోధన కేంద్రం డైరెక్టర్, న్యూరాలజిస్టు డాక్టర్ బర్గో హైన్ తెలిపారు. "మందులకు ప్రతిస్పందన తగ్గిన రోగులకు %ణదీూ% అత్యుత్తమ ఫలితాలు ఇస్తుంది. దీని ప్రభావం దీర్ఘకాలికం, అలాగే చికిత్సను అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకోవచ్చు" అని అన్నారు. డాక్టర్ బర్గో హైన్, ఆయన బృందంలోని న్యూరాలజిస్టులు డాక్టర్ రుక్మిణీ మృదుల, డాక్టర్ రాజేష్ అలుగోలు, డాక్టర్ శృతి కోల్ "%ణదీూ% చికిత్స గురించి ఇంకా ప్రజల్లో, వైద్యులలో అవగాహన పెరగాలనీ, సరైన సమాచారం, సమయానుకూల చికిత్స ద్వారా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారు మరింత సంతృప్తికరమైన, గౌరవప్రదమైన జీవితం గడపగలుగుతారు అని తెలిపారు.

## అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో "క్రియేటివ్ గెలాక్సీ" ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేంద్ర రెడ్డితో కలిసి స్థానిక వావి లాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో నర్సరీ నుండి రెండో తరగతి విద్యార్థులచే ఏర్పాటు చేసిన "క్రియేటివ్ గెలాక్సీ" ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సృజనాత్మకతను పెంపొందించడం, ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను సాధనచేసే విధంగా ప్రేరేపించడం అవసరమని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఒత్తిడి లేని విధంగా మార్గనిర్దేశం చేస్తే, వారిలో విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. డా.వి. నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సరళమైన, ప్రత్యక్ష ,పరోక్ష విధానాల ద్వారా అవగాహన కల్పిస్తూ, వార్షిక ప్రణాళికలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రదర్శనలో విద్యార్థులు కూరగాయలు పెంచడం, ప్రకృతిని రక్షించడం, జాతీయ పండుగలు, వివిధ రాష్ట్రాల సంస్కృతి వంటి అంశాలను చక్కగా వర్ణించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో పాఠశాలకు సహకరించనున్నారని హర్షం వ్యక్తం చేశారు.

## రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మ దగ్ధం

### - సీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య కరీంనగర్**



మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణపై బిఆర్ఎస్ నేత రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నేడు ఇందిరా చౌక్ వద్ద రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రసమయి బాలకిషన్ తన అనుచిత వ్యాఖ్యలతో నియోజకవర్గ ప్రజలకు తగిన సందేశం ఇవ్వలేదని, గతంలో కూడా బ్లాక్ మెయిల్ ద్వారా పార్టీ టికెట్ పొందిన చరిత్ర ఉన్నవాడని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సానుకూలంగా స్వీకరించేవారిని అడ్డగించడమే కాక, భౌతిక దాడులకు గమ్యంగా మారితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, సముద్రాల లక్ష్మణ్, జీడి రమేష్, దన్న సింగ్, కుర్రపోచయ్య, దండి రవీందర్, దీకొండ శేఖర్ బాబు, అస్తపురం రమేష్, పెద్ది గారి తిరుపతి, సలీముద్దీన్, రాజ్ కుమార్, కనకం విద్యాసాగర్, నిహాల్, గాలి అనిల్, మంద మహేష్, బషీర్, షహేన్షా, మిరాజ్, కిరణ్, రాజ్ కుమార్, మహిళా నాయకురాలు యనమల మంజుల, కవిత, తిరుమల, లత, మమత, షబానా, హాసీనా పాల్గొన్నారు.

## నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

### - కలెక్టర్ ఎం హరిత

**సూర్య సిరిసిల్ల టౌన్**



నిరక్షరాస్యతపై జిల్లాలోని వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీపై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,విద్యాశాఖ,మెప్మా శాఖ అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు ఫౌండేషనల్ లిటరసీ,బేసిక్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై అవగాహన అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వయోజనుల కోసం అక్షర వికాసం,వాలంటీర్ల కోసం మార్గదర్శిని పుస్తకాలు ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిందని, అక్షర వికాసం పుస్తకాలు 21,894,మార్గ దర్శిని 2,190 పుస్తకాలు వచ్చాయని వెల్లడించారు. ఈ సంవత్సరం జిల్లాలో 23,387 మంది వయోజనులను గుర్తించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి,అడిషనల్ డిఆర్ డిఓ శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత,వయోజన విద్య శాఖ అధికారి ఆంజనేయులు,అన్ని మండలాల ఎంఈఓలు,ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కోట అరుణ్ కుమార్ విజయం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్, శివాజీ నగర్, కిసాన్ నగర్‌కు చెందిన కోట అరుణ్ కుమార్, తండ్రి కోట రాజ మల్లయ్య, తన పట్టుదల, కష్టపాటుతో ప్రభుత్వ ఉద్యోగాల్లో అనేక విజయాలు సాధించారు. బాల్యం నుండి %=ూూ% నిర్వహిస్తున్న సరస్వతి విద్యాపీఠం, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, జమ్మికుంటలో విద్యాభ్యాసం పూర్తి చేసి, తర్వాత బి.టెక్ చదువును పూర్తి చేసి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2018లో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం పొందిన తర్వాత రాజీనామా చేసి, 2020 నుండి ప్రిపరేషన్ కొనసాగిస్తూ, ఇటీవల వెలువడిన గ్రూప్ ఫలితాల్లో గ్రూప్ 2లో 161వ ర్యాంక్‌తో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, గ్రూప్ 3లో 468వ ర్యాంక్‌తో, గ్రూప్ 4లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలను సాధించారు. గ్రూప్ 1లో ప్రిలిమినరీ అర్హత సాధించినప్పటికీ, మెయిన్స్‌లో ఆశించిన ఫలితాలు రాలేదు. రానున్న రోజుల్లో గ్రూప్ 1, సివిల్స్‌లో ఉద్యోగం సాధించడం ఆయన లక్ష్యం. కోట అరుణ్ కుమార్ తన విజయం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మరియు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంటలో అందించిన క్రమశిక్షణ, దేశభక్తి, సమాజానికి సేవ చేసే సంకల్పంతో సాధ్యమైందని గుర్తు చేశారు.

## ఘనంగా" అలువాల "రమ్యకృష్ణ వర్ధంతి" వేడుకలు.

### - రమ్యకృష్ణ పేరిట వృద్ధాశ్రమంకు నిత్యవసర వస్తువుల పంపిణీ.

**సూర్య రామడుగు**



జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు సతీమణీ రమ్యకృష్ణ లిప్రథమ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్పందన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర సరుకులు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు యువజన సంఘాల ప్రతినిధులు అంబటి వినోద్ బషీర్ బండ భగవన్ రెడ్డి పున్నా కనకయ్య కోలిపాక నాగరాజు అలువాల కరమ్ చంద్ పలెర్ల రాము సందనవేణి భూమయ్య ఆశ్రమ నిర్వాహకులు మంచి కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాశి సీడ్స్ 3414" హైబ్రిడ్

### - మొక్కజొన్న "క్షేత్ర ప్రదర్శన".

### - జిల్లా సేల్స్ మేనేజర్ మొహమ్మద్ ముజాహిద్.

**సూర్య రామడుగు**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని కిష్టంరావుపల్లి గ్రామ రైతు ఏగుర్ల బీరయ్య అనే రైతు పొలంలో శుక్రవారం రాశి సీడ్స్ ఆధ్వర్యంలో %=ూూ×%-3414 హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన నిర్వహించడంతో విజయవంతమైంది. RASI-3414 మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సేల్స్ మేనేజర్ శ్రీ మొహమ్మద్ ముజాహిద్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూRASI-3414 మొక్కజొన్న ముఖ్య గుణాలను వివరించారు. రబీ ఖరీఫ్ రెండు కాలాలలోనూ విత్తుకోవచ్చు. అన్ని రకాల నేలలకు అనువైనది. కంకి సైజు సమానంగా ఉంటుంది కంకి చివరి వరకు గింజలు బాగా వస్తాయి. ఒలిపిడి శాతం ఎక్కువగా ఉంటుంది. గింజ బరువు ఎక్కువగా ఉంటుంది. ఆకర్షణీయమైన గింజ రంగు అధిక దిగుబడిని ఇస్తుంది అని అన్నారు. రాశి3414 హైబ్రిడ్ మొక్కజొన్న రైతులకు లాభదాయకమైన అధిక దిగుబడి ఇచ్చే విశ్వసనీయ విత్తనంగా నిరూపితమవుతోంది అని రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా డిస్ట్రిబ్యూటర్ జల్లేందర్ రాశి సీడ్స్ ప్రతినిధులు నాగ తేజ నోముల శ్రీకాంత్ బాలకృష్ణ గడ్డన్నేని శ్రీకాంత్, ప్రవీణ్ హరిప్రసాద్ వివిధ గ్రామాల డీలర్లు వెలిచాల మల్కాపూర్ గుడ్డేలుగులపల్లి కిష్టారావుపల్లి కొత్తపల్లి గ్రామాల 250 మంది రైతులు పాల్గొన్నారు.

## కృషి.... పట్టుదలలే విజయం వైపు నడిపిస్తాయి

**సూర్య, హుజురాబాద్:**

విద్యార్థులు తాము చదువును మొక్కుబడిగా కాకుండా కృషి... పట్టుదలతో శ్రమించి చదివితే విజయం వైపు మనలను నడిపిస్తాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు పిల్లల కేరింతల మధ్య ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, జిజెఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ జీవితంలో రియల్ హీరోకు రీల్ హీరోకు తేడాను తెలుసుకోవాలని, జీవితంలో ప్రతి వ్యక్తికి కష్టాలు వస్తాయని, వాటికి కృంగిపోతే భవిష్యత్తు అంధకారమేనని అన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కష్టపడితే మనకు ఎదురు ఉండదని ఆయన అన్నారు. ముఖ్య అతిథి టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఏదైనా ధైర్యంతో ముందు అడుగు వేసినట్లయితే గమ్యాన్ని చేరవచ్చని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడం అనేది విద్యార్థులకు అదృష్టంగా భావించాలన్నారు. ప్రిన్సిపల్ వి. ఆంజనేయ రావు మాట్లాడుతూ... గతంలో కంటే ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో ఉచితంగా పుస్తకాలు అందిస్తూ అనేక సదుపాయాలు కల్పించడం జరిగిందని, దీంతో ప్రభుత్వ కళాశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుగుణ, రాజశేఖర్, విజేందర్ రెడ్డి, తులసీదాస్, మురళీమోహన్, వెంకట రమణ, వాసుదేవరావు, వనమాల, మల్లారెడ్డి, ప్రసాద్, సుహాసిని, రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# శిశు మరణాలపై సమీక్ష సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2025 ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి ఇప్పటివరకు జరిగిన 40 లో 10 మంది చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ఎక్కువగా ప్రీ టర్మ్ డెలివరీలు, కవల పిల్లలులో ఎక్స్ట్రీమ్ లో బర్త్ వెయిట్ కారణంగా చనిపోయారని వీరికి ఎంసిహెచ్ లో వెంటి లేటర్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని, నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని, త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడవలెనని తెలిపారు. ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, హెచ్ ఈ ఓ రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆకట్టుకున్న క్యాంపస్ ఎకో బజార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో క్యాంపస్ ఎకో బజార్ అందరినీ ఆకట్టుకుంది. సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ నేషనల్ గ్రీన్ కోడ్ రామకృష్ణ కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణలో ఎకో బజార్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పర్యావరణానికి హాని కలవకుండా తయారుచేసిన వస్తువులను ప్రదర్శించడంతో పాటు వాటిని విక్రయించారు కార్యక్రమంలో చేతి అల్లికలతో తయారుచేసిన బ్యాగులు, ఆర్గానిక్ కూరగాయలు, ఆహార పదార్థాలు స్వదేశీ దీపావళి వస్తువులు మట్టితో తయారుచేసిన పాత్రలు, తృణధాన్యాలతో తయారుచేసిన తిను బండారాలు, పేపర్స్ తో తయారుచేసిన అందమైన పూల అలంకరణ వస్తువులు, చెక్కతో తయారు చేసిన కీ చైన్లు, నేమ్ ప్లేట్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యము అనడానికి ప్రతి రూపమే మనము ప్రకృతిని కాపాడడం ప్రకృతిని కాపాడమంటే మన వంతుగా వాటికి ఏమో చేయాల్సిన అవసరం లేదు కానీ వాటికి హాని కలిగించే ప్లాస్టిక్ని వాడకుండా ఉంటూ ప్లాస్టిక్ రహిత వస్తువులను మాత్రమే వినియోగించేలాగా విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించినట్లయితే అది రేపు రాబోయే రోజులలో వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ రహిత కుటుంబంగా ముందుకు సాగుతారని ఈ ఎకో క్లబ్ లో నిర్వహించిన వివిధ రకాల స్టాల్స్ ని కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి స్టాల్ వద్ద విద్యార్థులు తయారు చేసిన వస్తువులతో పాటు వారు ఎలా తయారు చేశారు వాటి వల్ల ఉపయోగాలు ఏంటి అని అడిగి తెలుసుకుని రాబోయే రోజులలో వీటిని వినియోగిస్తూ మీరు అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచిస్తూ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని అన్ని కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ ఎకో బజార్లో ఏర్పాటు చేసిన పర్యావరణ రహిత వస్తువుల ప్రదర్శనను చూసి ఆనందించారు. అదేవిధంగా వారు కూడా రాబోయే రోజులలో ప్లాస్టిక్ రహిత సమాజానికై తమ వంతుగా ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ స్టాల్స్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థి కూడా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేసి వారి ప్రతిభను మెచ్చుకున్నారు. అదేవిధంగా ఇంత చక్కటి కార్యక్రమం జగిత్యాల జిల్లాలో రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీసీ బంద్ సెగ ఢిల్లీని కదిలించాలి

**- టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల టౌన్**



శనివారం 18 న జరిగే బీసీ బంద్ సెగ ఢిల్లీ కి తాకాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏ సి తలపెట్టిన తెలంగాణ బంద్ జగిత్యాల జిల్లా లో జయప్రదం చేయాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో టీ బీ సీ జేఏ సి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీసీ బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి రాజ్యాంగ సవరణ తో బీసీ బిల్లు కు చట్ట భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్లో బీసీ లు పార్టీలకతీ తంగా పాల్గొని బీసీ ల సత్తా ఏమిటో చూపించాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివప్రసాద్, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు,విద్యార్థి జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, లీగల్ సెల్ అధ్యక్షులు కే. రగు నందన్, మీడియా కన్వీనర్ గంగాధర్,జిల్లా, డివిజన్, మండల, శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి బిసి సంఘాల రాష్ట్ర బంద్ను విజయవంతం చేయండి

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ బిసి సంఘం అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, మండల బిసి సంఘం మండల అధ్యక్షుడు జిల్లా రాజు లు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల ను సుప్రీం కోర్టు తిరస్కరించడం తో బిసి సంఘాలు రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాల యాజమాన్యం, ప్రభుత్వ రంగ సంస్థలు స్వచ్ఛందంగా బంద్కు సహకరించాలని కోరారు.

# మసీదు, కబ్రస్తాన్ పరిసరాల్లో చెట్లు నాటిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని మస్జిద్-ఏ-అఫ్జల్ బియాబని, ముస్లిం గ్రేవ్యార్డ్ ప్రాంగణం లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కలిసి చెట్లు నాటడం, డ్రిప్ సిస్టమ్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మసీదు పరిసరాల్లో పచ్చదనం విస్తరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. చెట్ల సంరక్షణకు స్థానికులు బాధ్యత వహించాలని సూచిస్తూ, గ్రేవ్యార్డ్కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా అంజయ్య

**సూర్య మెట్పల్లి**



పట్టణంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియో జకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగారావుపేట మాజీ సర్పంచ్ చొప్పరి అంజయ్య, ప్రధాన కార్యదర్శులుగా తోకల సత్యనారాయణ, ఉరుమడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తుపా కుల భాజన్న, జక్కం బాబు, పీసరి అశోక్, చిట్యాల లక్ష్మణ్, చేగొండ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా నరేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జంగిటి శ్రీధర్, గౌరవాధ్యక్షుడిగా డా. ఆనంద్ బాబు,న్యాయసలహాదారుగా రాంబాబు ఎన్నికయ్యారు. ముదిరాజ్ల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని అధ్యక్షుడు అంజయ్య పేర్కొన్నారు. అలాగే, బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి బీసీ జెఎసి పిలుపు మేరకు నేటి బంద్కు ముదిరాజ్ మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు చేసిన చెదలు సత్యనారాయణ

**సూర్య కోరుట్ల టౌన్**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జయకుమార్కు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం దరఖాస్తును అందజేశారు.అనంతరం చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు గతంలో తాను అధ్యక్ష పదవి కోరిన పార్టీ ముఖ్య నేతలు ఇతరులకు అవకాశం ఇవ్వాలని కోరడంతో అప్పుడు వారికి అవకాశం ఇవ్వడం జరిగిందని కానీ ప్రస్తుతం బీసీ వాదం ఎక్కువగా ఉన్నందున బీసీ అయిన తనకు అవకాశం ఇవ్వాలని ఇట్టి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని జయకుమార్ను కోరినట్లు తెలిపారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

**సూర్య ఎండపల్లి**



సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలనీ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలనీ,అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సినియర్ న్యాయమూర్తులతో విచారణ జరిపించాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలనీ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఎండపల్లి మండలం తహశీల్దార్ కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నగేష్ కనుకుట్ల రఘువర్ధన్, ఎమ్మార్పీఎస్ నాయకులు తడగొండ కార్తీక్,చెన్న ప్రేమ్ కుమార్, లింగంపల్లి నవీన్, చెన్న సతీష్, ఎనగందుల రాజేందర్, తడూరి సాయి కృష్ణ, ఎనగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు త్వరగతిన పూర్తి చేయాలి

**సూర్య పెగడపల్లి**



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగతిగా పూర్తి చేయాలని పెగడపల్లి ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పనులను మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తో కలిసి ఎంపీడీవో నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టాలని, దశలవారీగా లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, ఇబ్బందులు లేకుండా మంజూరవుతాయని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నవీన్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

## - మంచినీటి పైపు లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని. కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పందిళ్ళ గ్రామంలో సిఏఎఫ్ నిధులు రూ 10 లక్షలతో నిర్మించబోయే మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయి అన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా పెద్ద పెల్లి నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చిన ఘనత తనకే దక్కుతుందన్నారు. మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పనులను త్రుతగతిన పూర్తి చేసి ప్రజల ప్రజల దాహార్తికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు. చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేస్తున్నామన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావును గ్రామ మాజీ సర్పంచులు పోన్నమనేని దేవేందర్ రావు, అటికం శంకర్ గౌడ్‌లు చాలు వాళ్ళతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోప గోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి. తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ఈద సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పించులు, మాజీ ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి వారికి శిక్షలు పడేలా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంబాల రాజేందర్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడి నిరసిస్తూ కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 2025 అక్టోబర్ 7 న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న విషయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడ్డారని, చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైందని ఈ దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే గుర్తించాలన్నారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసిందని, దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండిస్తున్నారని, దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. అందుకే అహం పూరితంగా ఈ దాడికి తెగపడ్డారని, కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. అలాగే దాడి వెనుకున్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని, అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామ్య దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయస్థానంలో పునరావతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, పాల రాజేశం, దంతనపల్లి ధర్మయ్య, శిరీష, కావ్య, సంధ్య, కుమారస్వామి, మహేష్, రాజ్ కుమార్, లత, మౌనిక, సాగర్, మల్లిక్ తేజ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ డాక్టర్ శ్రీ చందన సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండె నొప్పి వచ్చి ఒక వ్యక్తి కింద పడిపోతే సిపిఆర్ చేసే విధానంపై విద్యార్థులకు డాక్టర్ శ్రీ చందన చేసి చూపించారు. మీరు కూడా ఒక వ్యక్తి గుండె నొప్పి వచ్చి మీ ముందు పడిపోతే మీరు కూడా ఇలాగే ప్రయత్నిస్తే ఆ వ్యక్తి ప్రాణాలనుంచి కాపాడగలిగే అవకాశం ఉంది. గుండె నొప్పి వచ్చిన వ్యక్తి మెలకువ వచ్చినాక వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడిన వాళ్ళమవుతామని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కళ్ళను ఎలా కాపాడుకోవాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి పలు విషయాలపై విద్యార్థులకు చెప్పడం జరిగింది. చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస అవుతూ అనారోగ్యాలకు గురవుతున్నారు అన్నారు. చెడలవాట్లకు దూరంగా ఉండాలి అన్నారు. మానసిక ప్రవర్తన పై కూడా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, హెచ్ఎం సునీత, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ నీరజ,హెచ్ఈఓ శ్రీనివాస్ వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశాలు భూలక్ష్మి, మౌనిక, శారద తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్

**సూర్య గంభీరావుపేట**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు కరువారి శంకర్ కూతురు రమ్య-నవీన్ కుమార్‌ల వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది.

# బహుజన జేఏసీ చేపట్టిన బంద్‌కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగొని నిర్మల గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బహుజన చేసి చేపట్టిన బీసీ బందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె సూర్య దినపత్రికతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బిసిలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అయితే బిసిల పేరుతో ఇచ్చే రిజర్వేషన్లలో ఇతర మతాల వారికి చోటు ఉండకూడదని సూచించారు. బిసిల చట్టప్రకారం దక్కవలసిన హక్కులు బిసిలకే చెందాలన్నారు. 18న జరగబోయే బందులో బిజెపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొంటారు. బీసీ బందు కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# బంద్‌కు వాణిజ్య వ్యాపారస్తులు సహకరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీతోపాటు అన్ని గ్రామాలలో శనివారం జరగబోయే బీసీ రిజర్వేషన్ల కోసం బంద్ నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని బీసీ యువజన సంఘాల నాయకులు, టిఆర్ఎస్ యువజన నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం సెంటినరీ కాలనీలోని ప్రతి దుకాణం కు వెళ్లి బంద్ గురించి వ్యాపారస్తులకు తెలియజేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు వచ్చేవరకు న్యాయపోరాటం తప్పదని దీనికి వ్యాపారస్తులు మద్దతు కావలని వారు కోరారు.

# పోలీసుల దాడులను ఖండిస్తూ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**




సాక్షి కార్యాలయాలపై ఏపీ పోలీసుల దాడులను నిరసిస్తూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు.రెండు రోజుల నుండి ఏపీ పోలీసులు సాక్షి కార్యాలయాలపై తరచు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డీవోకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కార్యవర్గ సభ్యులు కర్నాల భద్రాచలం,సాక్షి స్టాపర్ ఉరడి మల్లికార్జున్‌లు మాట్లాడుతూ..ప్రభుత్వాని కి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ ఫలాల్ని ప్రజలకు అందేలా చూస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం సరికాదన్నారు. ఏపీలో వార్తా ప్రసారానికి ఎవరు సోర్స్ ఇచ్చారో చెప్పాలని పోలీసులు విలేకరులను బెదిరించడం సరికాదన్నారు.ఇకనైనా దాడులు మానుకోవాలని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో తడక విశ్వనాథం, టివి నారాయణ,పాలమాకుల శేఖర్, గెంట్యాల భూమేష్, దయానంద్, కిషన్ తదితరులు ఉన్నారు.

# రేపు జరిగే తెలంగాణ బంద్ కు న్యాయవాదుల మద్దతు

## - న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు రక్షించుకోవడమే ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు బీసీ నాయకులు దండు వినోద్ శుక్రవారం కోర్టుకు వచ్చి మద్దతు కోరడంతో వేములవాడ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టు విధులను శనివారం బహిష్కరించి మద్దతు తెలుపుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ కార్యక్రంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్,రేగుల దేవేందర్,గుండ రవి, కందుల క్రాంతి కుమార్,అనిల్ కుమార్,పెంట రాజు, దివాకర్,సుధాకర్,మనోహర్,అనిల్,మధు, శ్రీకాంత్, జెట్టి శేఖర్, జనార్ధన్, మల్లేష్, మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సంతానం ఉన్న వారు ఎన్నికల్లో పోటీకి అర్హులు

## - సంబరాలు చేసుకున్న పలువురు నాయకులు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో పలువురు టపాసులు పేల్చి సీఎం, మంత్రులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ రాజకీయ అనుభవం నుండి ప్రజాసేవలో ఉండాలనుకునే నాయకులకు ముగ్గురు సంతానం ఉన్న కారణంగా గత ప్రభుత్వాలు పోటీ చేయకుండా చేయడంతో ఎంతో నిరుత్సాహానికి గురయ్యారని. గురువారం అసెంబ్లీలో ముగ్గురు సంతానం ఉన్న వారిని సైతం పోటీ చేయడానికి అర్హులుగా ప్రకటించారు ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,ఏనుగుల కనకయ్య, బీసీ ఎస్సీ ఎస్టీ గ్రామ జేఏసీ చైర్మన్ మాడిశెట్టి గంగయ్య,కొప్పుల బుచ్చి రాములు, మాడిశెట్టి జనార్ధన్, నల్ల మోహన్ తదితరులున్నారు.

# బీసీ బందుకు మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలు

## - మాల మహానాడు మండల శాఖ

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తలపెట్టిన నేటి బిసి బందుకు మండలంలోని అధికార పార్టీతో సహా అన్నిరాజకీయ పార్టీలు, జాతీయ మాల మహానాడు ఆదేశానుసారం చందుర్తి మండల మాల మహానాడు సంఘంపూర్తి మద్దతును ప్రకటించాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఐదు శాతం ఉన్న ఓసీల రిజర్వేషన్లు ఈ బీసీ పేరుతో 10 శాతం పెంచుతూ ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర కోట్ల జనాభా బీసీలు ఉన్నప్పుడు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో తప్పేంటని రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్ మించకూడదు అనేది ఎక్కడ రాసి లేదని హైకోర్టు బీసీ రిజర్వేషన్‌పై జోక్యం చేసుకొవడం సరి కాదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నాయకులు మాల మహానాడు నాయకులు తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

**- పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపిఓ వ్యవస్థ కల్గి ఉండాలి**

**- పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపిఓ వ్యవస్థ కల్గి ఉండాలని,పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సిరిసిల్ల సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... .నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలపై అధికారులకు వివరించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను,నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు



అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఏర్పాటుచేసి వారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు.ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ల నిందితులపై,తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు.స్టేషన్ల పరిధిలోని రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల,రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా,ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా,పిడిఎస్ రైస్ వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు.ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం,గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు.విపిఓలు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐలు మొగిలి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన ఉండాలి

**సూర్య, హుజురాబాద్**



అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఏ విధంగా నివారించవచ్చో తెలిసి ఉండాలని హుజురాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరుగు విధానాలు, దాన్ని నివారించడానికి చేపట్టవలసిన చర్యల గురించి వారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి.పవన్ కుమార్, ఎల్ఎఫ్ నరేందర్, డిఓపి ప్రసాద్ రెడ్డి, ఫైర్ మెన్స్ శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలరావుపల్లికి చెందిన వ్యక్తి అదృశ్యం

**సూర్య గంగాధర**



గంగాధర మండలం గోపాలరావుపల్లికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యం అయినట్లు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. ఎసై వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాసూరి శంకరయ్య (53) తండ్రి పాపయ్య వ్యక్తి అప్పుల బాధలు భరించలేక గురువారం పనికి వెళ్తున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లినట్లు పేర్కొన్నారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పారిశుధ్య కార్మికులు కనిపించే దైవ సంభూతులు

**- బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**

ప్రజల రక్షణ కోసం ప్రతి నిత్యం పరిశుభ్రత పనులు చేసే పారిశుధ్య కార్మికులు కనిపించే దైవ సంభూతులని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని 56 వ డివిజన్లో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్న బడుగు రేణుక శుక్రవారం రోజు మద్యాహ్నం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ.... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రేణుక ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రేణుక కుటుంబాన్ని నగరపాలక సంస్థ అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రత్యేక చొరవ తీస్కోని...నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం వారి కుటుంబానికి నగరపాలక సంస్థ ద్వారా 10 లక్షల ఆర్థిక సాయం అందించడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని బీజేపీ పార్టీ పక్షాణ డిమాండ్ చేశారు. ప్రస్తుతం చలికాలం సీజన్ కాబట్టి కార్మికులు తెల్లవారుజామున 5 గంటలకే విధులకు హాజరౌతారు కాబట్టి...అప్పటికీ చికటిగా ఉండటంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. చలికాలం పూర్తయ్యే వరకు వారి విధుల సమయపాలనలో గంట పాటు వెసులుబాటుతో వారికి రక్షణ కల్పించేలా కమీషనర్, స్పెషల్ ఆఫీసర్ చర్యలు తీస్కోవాలని బీజేపీ పార్టీ పక్షాణ డిమాండ్ చేశారు. కార్మికులు కూడ విధి నిర్వహాణలో చాలా జాగ్రత్తలు తీస్కోవాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు రోడ్లను శుభ్రం చేసే సమయాల్లో నగరపాలక సంస్థ ద్వారా అందించిన డ్రేస్ కోడ్ తో పాటు రక్షణ కిట్స్ ను వినియోగించాలని సూచించారు. పని వేలల్లో చాలా జాగ్రత్త చర్యలు తీస్కోవాలని..తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

# చెల్పూర్లో కంటి స్క్రీనింగ్ టెస్టులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో శుక్రవారం జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరితల ఆధ్వర్యంలో పలువురికి కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు ఇటీవల కంటి శస్త్ర చికిత్సలు జరుపుకున్న 250 మందికి స్క్రీనింగ్ టెస్ట్ ల నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎలాంటి పనులు చేయకూడదో వారికి వివరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 250 మంది తమ కంటి చూపు కోసం ఉచితంగా శస్త్ర చికిత్సలు జరిపించిన జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డి ని, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సరిత లను అభినందించారు. తమ చూపు కోసం వారు చేస్తున్న కృషిని కొనియాడారు. తమకు చూపులు ఇవ్వడం కోసం జైపాల్ రెడ్డి, సరితలు చేస్తున్న సేవలను ప్రశంసించారు.

# బీసీల మెయిన్ విలన్ బీజేపీనే

**- రేపటి బీసీ బంద్ ను విజయవంతం చేద్దాం**

**- కాంగ్రెస్ శ్రేణులు బీసీ బంద్లో పెద్ద ఎత్తున పాల్గొనాలి**

**- సుడా ఛైర్మెన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



బీసీల పట్ల చిత్తశుద్ధి చాటుకుంది ముందు నుంచీ కాంగ్రెస్ పార్టీనే అని,కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం పాస్ చేశామని నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా ఛైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో కూడా ఇచ్చామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా బిజెపినే మెయిన్ విలన్గా మారిందని అన్నారు.అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపి, కేంద్రంలో ఎంపీలు మౌనంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు.బీసీలకు అండగా ఉంటామని,ఇచ్చిన హామీని నెరవేరుస్తామని, బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ఇచ్చి విజయవంతం చేస్తామని అన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన బీజేపీ శ్రేణులు

**సూర్య చందుర్తి**



చందుర్తి లో తడిసిన ధాన్యాన్ని బీజేపీ శ్రేణులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాఖేష్ మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రం, పరిసర గ్రామాల్లో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి రైతులు ఆరబోసిన దాన్యం పూర్తిగా తడిచిపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని, కుటుంబంలో ఉన్న అందరూ వడ్ల కల్లాల వద్దనే ఉండి వర్షం వచ్చినప్పుడు పరదాలు కప్పుకోవడం వర్షం పోయాక ఎండకు ఆరబోయడం చేయడం జరుగుతుందని, మండలంలో ఇప్పటికే 30% వరకు కూ కోతలు పూర్తయ్యాయని, వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకపోవడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు సిర్రం రాజ మల్లయ్య, బట్టు రవి, గుగ్గిళ్ళ సాగర్, వెంగళ వెంకటేష్, లోలపు అభిలాష్, కైర మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసి బందుకు ప్రజలందరూ సహకరించాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ప్రజలందరూ బీసీలు,బీసీ కుల సంఘాలు ప్రతిపాదించిన నేటి బీసీ బందుకు అందరు సహకరించాలని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు వర్తించాలని, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని జీఓ తీసుకువచ్చిన దానిని,కేంద్ర ప్రభుత్వం,రాష్ట్రపతి లు బిసి 42 శాతం రిజర్వేషన్ లు కేటాయించిన బిల్లును అమోదించాలని నేటి బిసి బంధుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, ప్రజలందరు బీసీల కోరికను వారి జనాభా ప్రకారం రిజర్వేషన్ వచ్చేలా సహకరించాలని ఆయన కోరారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయి దిష్టిబొమ్మ దహనం

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దిష్టి బొమ్మను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దహనం చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ధర్నాను విరమింప చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పై ఆయన కుటుంబ సభ్యులపై మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అసభ్యకర పదజాలంతో దురుసుగా మాట్లాడిన తీరును సభ్య సమాజం ఖండిస్తుందన్నారు.ఇలాంటి మాటలు ఇంకోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రసమయి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ మద్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం గౌడ్,రామిడి తిరుపతి, గోపు శ్రీనివాస్ రెడ్డి, కానుగంటి మల్లికార్జున్,కనకం కుమార్, సునీల్ గౌడ్,రాజేశం, తదితరులు ఉన్నారు.



# మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘనపై కొరడా

## - పెండింగ్ చలాన్ల వసూళ్లకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపడానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలును మరింత కఠినతరం చేయాలని అధికారులను ఆదేశిస్తూ, పెండింగ్‌లో ఉన్న చలాన్ల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఇప్పటికే కమిషనరేట్ వ్యాప్తంగా గుర్తించబడిన టాప్ 301 మంది ఉల్లంఘన దారులు వారి జరిమానాలు – 64, 39, 715 రూపాయలుగా ఉన్నాయి.కమిషనరేట్ వ్యాప్తంగా అక్టోబర్ 17వ తేదీ నాటికి, మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలకు అధిక సార్లు పాల్పడి, జరిమానాలు విధించబడి తప్పించుకు తిరుగు తున్న 301 మందిని గుర్తించినట్లు పోలీసు కమీషనర్ తెలిపారు. వీరిలో 100, అంత కంటే ఎక్కువగా పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 60గా గుర్తించగా



వాటి జరిమానా మొత్తం 21,83,875 రూపాయలు. 50 నుండి 100 వరకు పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 241గా గుర్తించగా వాటి జరిమానా మొత్తం42,55,840 రూపా యలు. టాప్ 301 మంది ఉల్లంఘనదారులు అందరూ మొత్తంగా వారి జరిమానాలు – రూ.64,39,715లుగా ఉన్నాయి.వీరందరూ ఒక్కొక్కరు తమ వాహనాలపై 50, అంతకంటే ఎక్కువ పెండింగ్ చలాన్లను కలిగి ఉండడం ఆశ్చర్యకరం అన్నారు.పెండింగ్ చలాన్లను వసూలు చేసేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు తక్షణమే రంగంలోకి దిగాలని సీపీ ఆదేశించారు. కమిషనరేట్ పరిధిలో పెండిం గ్ చలాన్లు కలిగిన వాహనాలు, వాహనదారులు లేకుండా చూడాలని, ఈ విషయంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ రాష్ట్రానికే ఆదర్శంగా నిల వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి యంత్రాంగం కృషి చేయాలని కోరారు. పెండింగ్ చలాన్లు కలిగిన వాహన దారులు వాటిని తక్షణమే చెల్లించాలని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. లేనియెడల, పట్టుబడితే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఘనంగా కొనసాగుతున్న భక్తాంజనేయ దేవాలయ పునరుద్ధరణ మహోత్సవం

## - ప్రత్యేక పూజలు చేసిన అర్చన-సంతోష్ రావు అంబటి దంపతులు - నేడు ప్రత్యేక హోమాలు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని ఐబి కాలనీలో గల శ్రీ విశ్వేశ్వర-భక్తాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగు తుంది. ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని అంబటి సరోజిని, మల్లికార్జున్ రావు కోడలు, కుమారుడు అర్చన-సంతోష్ రావు అంబటి దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మూడు రోజుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం శ్రీరామచంద్ర సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామివారి ఉత్సవమూర్తులతో నగర సంకీర్తన (పల్లకి సేవ) ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటాలు ఆడుతూ, భక్తి గీతాల మధ్య ప్రతి ఒక్కరూ స్వామివారికి ఘనంగా



స్వాగతం పలకడం కనిపించింది. ఈ మేరకు శుక్రవారం గోపూజ, గ్రామదేవతల పూజ, శతఘటాభిషేకం, వాస్తు పూజ, సుందరకాండ పారాయణం, మన్యుసూక్త సంపుటి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం రోజున మన్యుసూక్త సంపుటి హోమం, హనుమాన్ మూలమంత్ర హోమం, సుందరకాండ పారా యణ ముగింపు, మహాపూర్ణాహుతి అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహ కులు తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమ ల్లో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, సోమారపు లావణ్యఅరుణ్ కుమార్, కౌశిక లతహరి, వొల్లాల సునీలసురేష్ దంపతులు, ఆలయ ప్రధాన అర్చ కులు భాస్కరశర్మ, శ్రీరాంబట్ల శివశర్మ, పీచర శ్రీనివాస్, డాక్టర్ జగన్ మోహన్ రావు, గంట రవి, కొట్టె నరేష్, గంప శ్రీను, పల్లెర్ల సత్యనారా యణ, కూడికల కృష్ణ, కె. సంపత్ రెడ్డి, ఏ. కొండల్ రెడ్డి, బూర్ల రమేష్ తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇదేం రాజకీయం... ప్రశ్నిస్తే దాడులు చేస్తారా...?

## - బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేష్

**సూర్య తిమ్మాపూర్**

మానకొండూర్ నియోజకవర్గంలో అధికారపార్టీ కాంగ్రెస్ నాయకులు పిచ్చి రాజకీయాలు మాను కోవాలని, ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ ప్రశ్నించారు. బెజ్జంకి మండలం గుండారంలోని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఇంటిపై జరిగిన దాడిని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. దాడుల సంస్కృతి మంచి పద్ధతి కాదని హితువు పలికారు. విలేకరుల సమక్షంలో పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తిని మాట్లా డలేని భాషలో తిడితేనే.. రసమయి బాలకిషన్ స్పందించారని, ఇదేం పద్ధతని వార్నింగ్ ఇస్తే తట్టుకోలేక కేసులు పెట్టించి.. దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. అధికారాన్ని ఎంజాయ్ చేయండని, ప్రజలకు సేవ చేయండని సలహా ఇచ్చారు. ఇదే పద్ధతి కొనసాగితే తాము కూడా



మీ పద్ధతి ప్రకారమే జవాబు ఇస్తామని రావుల. రమేష్ హెచ్చరించారు. ప్రతిదానికి దాడులు చేయడం కాంగ్రెస్ నేతలకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. మీడియాలో పత్రికల్లో హైలెట్ కావడానికి లేనిపోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు గుండాల వలె రెండో సారి రసమయి ఇంటి పై దాడి చేయడం తగదని ప్రజాస్వామ్య దేశంలో దాడులు ప్రోత్సహించడం సరైన పద్ధతి కాద న్నారు. మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల ఆగడాలను చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వారి నుంచి ఎప్పుడు తమకు విముక్తి కలుగుతుందోనని ఎదురు చూస్తున్నారని రావుల రమేష్ పేర్కొ న్నారు. అధికార పార్టీ నేతలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలే కానీ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలపై కుట్రలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నేతలకు రమేష్ సూచించారు.

# ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులు పంట నమోదు చేసుకోవాలి

## - ఉద్యాన విస్తరణ అధికారి రాము

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని ముత్తారం, హన్మంతునిపేట, రాంపల్లి, చీకురాయి,భోజన్నపేట శివారు లో సాగు చేస్తున్నటువంటి ఉద్యాన పంటలైన కూరగాయలు, పామాయిల్ తోటలు సాగు చేస్తున్నటువంటి పంటలను ప్రతి రైతు తప్పక నమోదు చేసుకోవాలని ఉద్యాన విస్తరణ అధికారి రాము అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులు అందరూ తప్పకుండా సర్వే నెంబర్ ప్రకారం రైతుల జాబితా తీసుకోవడం జరిగిందని



అన్నారు. గ్రామాలలో కూరగాయల సాగు ఎక్కువగా చేస్తున్నారని, వివిధ పంటలు సాగు చేస్తున్న ప్రతీ రైతు సర్వే నెంబర్ ప్రకారం మీ యొక్క రైతు వేదిక వద్ద ఏఈఓ దగ్గర తప్పు కుండా క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. అనం తరం పామాయిల్ సాగు చేసే రైతులు,బిందు సేద్య సబ్సిడీకి సంబంధించిన అప్లికేషన్స్ తీసుకు న్నారు. ఇంకా పామాయిల్ సాగు చేసుకునే రైతు లు కానీ బిందు సేద్య పథకానికి సబ్సిడీ ఎవ రైనా పొందాలంటే బి. రాము ఉద్యాన విస్తరణ అధికారి 8919896772 నెంబర్‌నీ పామాయిల్ సాగు కోసం తిరుమల ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ 7337498977సంప్రదించలన్నారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ చాలా మంది రైతులు పాల్గొన్నారు.

# అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జీఎస్ గా శీలం విజయ్ యాదవ్

**సూర్య వేములవాడ**



అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శీలం విజయ్ యాదవ్‌ను నియమిం చారు. ఈ సందర్భంగా శీలం విజయ్ యాదవ్ హైదారాబాద్‌లో అల్లు అర్జున్ ను మర్యాద పూర్వకంగా కలిసి రాజన్న కండువాతో శాలువాతో సత్కరించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ నియామకానికి సహరించిన నిర్మాత బన్నీ వాసు, శరత్, సందీప్, రాష్ట్ర అధ్యక్షులు అంజి ఎస్ కు విజయ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# దొంగతనం కేసులో ఏడాది జైలు శిక్ష

## - వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండల పరిధిలో గత సంవత్సరం జరిగిన మూడు దొంగతనాలకు సంబంధించి దొంగ అయిన శివరాత్రి సంపత్ (36) అనే వ్యక్తికి 1 సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ వేములవాడ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్టు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంక ట్రాజం తెలిపారు. గత సంవత్సరం చెక్కపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవా లయం, వట్టెంల గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం, ఎల్లమ్మ దేవాలయా లలో జరిగిన దొంగతనాలకు సంబంధించి కేసులు నమోదు కాగా, దర్యా ప్తులో భాగంగా శివరాత్రి సంపత్ తండ్రి కొమురయ్య, అంకుశపూర్ హుస్నాబాద్ కి చెందిన వ్యక్తి ఇట్టి దొంగతనాలు చేసినాడని అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ఐ మారుతీ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి విక్రాంత్ ఇట్టి కేసులో సాక్షుల విచారణ చేపట్టి నిందితునికి శిక్ష పడేలా చేశారు. నిందితునుకి ఒక సంవత్సరం 2 నెలల, 17రోజుల జైలు శిక్ష పడింది. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడటంలో సహకరించిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రమేష్ ని ఎస్ఐ వెంకట్రాజం అభినందించారు.

# ఘనంగా ట్రాన్స్కో, ఎన్పీడీసీఎల్ క్రీడల ముగింపు వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్‌లో శుక్రవారం నిర్వహించిన ట్రాన్స్కో, ఎన్పీడీసీఎల్ క్రీడల ముగింపు కార్యక్రమంలో సీఈ ఇంజనీర్ విజయకుమార్, పాపారావు, శ్రీనివాస్, మేక రమేష్ బాబు, స్పోర్ట్స్ ఆఫీసర్ జగదీశ్వర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు అవార్డులు అందజేశారు.బాస్కెట్‌బాల్ విభాగంలో కరీంనగర్ ఆపరేషన్ సర్కిల్ ప్రథమస్థానం, నిజామాబాద్ ద్వితీయస్థానం, ఖమ్మం తృతీయస్థానం సాధించాయి. టేబుల్ టెన్నిస్ టీమ్ ఈవెంట్స్‌లో వరంగల్ సర్కిల్ విజేతగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచాయి.

# ఒక పక్కకు ఒరిగి ప్రమాదకరంగా కరెంటు స్తంభం

## - పట్టించుకోని అధికారులు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని పోచం పేట గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో కరెంటు స్తంభం ఒక పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. వ్యవ సాయ మోటార్లకు సరఫరా అయ్యే వైర్ల కరెంటు స్తంభం పూర్తిగా ఒక పక్కకు వంగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించిన రైతులపై దురుసుగా మాట్లా డటంతో పాటు సమస్య పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలను హార్వెస్టర్ సాయంతో కోసే అవకాశం ఉన్నందున హార్వెస్టర్ల కు ఈ కరెంటు వైర్లు తాకి పెను ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖ అధికారులు వీలైనంత తొందరగా కరెంటు స్తంభాలను సరి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి హాని జర గకుండా సంబంధిత శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతున్నారు. అలాగే కోనాపూర్ గ్రామంలో ట్రాన్సార్మం బడ్జీ మార్చిన తర్వాత రిపేర్ చేయాల్సిన ట్రాన్సార్మం ను అధికారులు రోడ్డు పక్కనే గత ఆరు నెలల నుండి అక్కడే ఉంచడంతో అధికారుల పనితీరు తెలుస్తోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి బందును విజయవంతం చేయండి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్**

**సూర్య-మానకొండూర్**



బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రోజున బందును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా మనం పోరాటం చేయడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు.బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతికి చెందిన నేతలు హైకోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారని తెలిపారు.ఇలాంటి కీలక సమయంలో బీసీల భవిష్యత్తు కోసం మన జాతి అభివృద్ధి, ఆత్మ గౌరవం కోసం, హైకోర్టు తీర్పును నిరసిస్తూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజర్వేషన్లు బీసీల రాజ్యాంగ హక్కు మన హక్కుల సాధనకై మేమెంతో మాకంత, కులానికో సీటు బీసీలకే ఓటు అనే నినాదాలతో రాజ్యాధికార దిశగా కదం తొక్కుదాం, కలిసి నడుద్దాం అని పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం రోజున బీసీలందరూ ఏకమై బందు ను విజయవంతం చేయాలని ఈ బందు రెండున్నర కోట్ల ప్రజల ఆత్మ గౌరవం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్ పటేల్,ముదిరాజ్ మండల అధ్యక్షుడు వీర్ల దిలీప్ కుమార్,బండారి మల్లయ్య, బొంగోని శ్రీనివాస్ గౌడ్ కత్తి సత్యం గౌడ్, భూమరాజ్ శ్రీనివాస్,గుండ ప్రశాంత్,పోలవేణి సంపత్, గడ్డం సంపత్,కోల రాజేశం, వేణుగోపాల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## రాజన్న సేవలో ఏఐసీసీ అబ్జర్వర్

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ వి మన్నే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్‌తో కలసి స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేదో ఆశీ ర్వచనం అందజేశారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**- జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**సూర్య బోయినపల్లి**

సుప్రీం కోర్టు జస్టిస్ బిఆర్ గావా య్ మీద జరిగిన దాడి విషయం పై ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు బోయినపల్లి మండల తహసిల్దార్ నారాయణ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జస్టిస్ గావా య్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉద్భతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్,ఎంఎస్ఎఫ్ విహెచ్పి జిల్లా కోకన్వీనర్ కే రవీందర్, మండల అధ్యక్షులు రమేష్,మండల ఉపాధ్యక్షుల ఇల్లందుల రాజు, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు అక్కనపల్లి పర్శరాములు, దళిత నాయకులు పాలుగోన్నారు.

## తెలంగాణ బంద్‌కు టియుడబ్ల్యుజే హెచ్-143 మద్దతు

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్**

**సూర్య,వేములవాడ**

బీసీ రిజర్వేషన్లతో ఎన్నికల నోటి ఫికేషన్‌పై హైకోర్టు సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ అఖిలపక్షం ఆధ్వర్యంలో తెలంగాణ బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండు వినోద్, ఎన్యుజెఐ, టియుడబ్ల్యుజే హెచ్143 మద్దతు కోరారు. దీనిపై ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ సానుకూలంగా స్పందిస్తూ, సంపూర్ణ మద్దతు తెలిపారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడికి యత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్టుకు డిమాండ్, తహసీల్దార్‌కు వినతి

**సూర్య ఇల్లంతకుంట**

చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాదిపై కేసు నమో దు చేసి,న్యాయవాది లైసెన్స్‌ను రద్దు చేసి అరెస్టు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనతో డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వ ర్యంలో ఆర్ఐ.సంతోష్ కుమా ర్‌కు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశా రు. సుప్రీంకోర్ట్‌లో జస్టిస్ గవాయి మీద జరిగిన ఘటనపై ప్రభుత్వాలు వెం టనే చర్యలు చేపట్టి దుండగునికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, న్యా యవాద లైసెన్ను పూర్తి అద్దుచేసి వారిపై చట్టపరమైన శిక్ష వేసేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వివిధ రకాల నిరసనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాల మహానాడు కార్యదర్శి బాబు, నాయకులు రామంచ మధు, గడ్డం సింహాద్రి, వివిధ గ్రామాల వారు వున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



2024 మార్చి నుండి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ ను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.2024 మార్చి నుండి ఇప్పటి వరకు ఉద్యోగ,ఉపాధ్యాయుల ప్రయోజనములు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రేవా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేసి అనంతరం జిల్లా కలెక్టర్ ఏవో రామ్ రెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రేవా అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ 18 నెలలు గడిచిన ఇంతవరకు ఉద్యోగులకు రావలసిన బకాయిలు జిపిఎఫ్,జిఐఎస్,ఫైనల్ లీవ్ ఎంకష్మెంట్,గ్రాచుటీ,మొదలగునవి అందలేదని అన్నారు.ఉద్యోగ విరమణ పొందిన తర్వాత రావలసిన ప్రయోజనాలు వెంటనే చెల్లించక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలై,ఇల్లు కట్టుకొని బ్యాంకు ఇన్స్టాల్మెంట్ చెల్లించలేక మానసిక ఆవేదనతో గుండెపోటుతో మరణించిన వారు ఉన్నారని అన్నారు.ఇటీవల బెనిఫిట్స్ రాక మానసిక ఆవేదనతో మరణించిన ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా చెల్లించి వెంటనే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశిలా ప్రభాకర్,ఉమ్మడి జిల్లా కోశాధికారి కనపర్తి దివాకర్,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాములు,రేవా సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యావన పెల్లి పరమేష్,కోశాధికారి పిల్లి ధర్మయ్య,ఉపాధ్యక్షులు వంగ సుధాకర్,జనపాల వెంకటయ్య,కార్యదర్శులు మద్దికుంట లక్ష్మణ్, ఎస్సార్ వెంకటేశ్వర్లు,బి తిరుపతి,రేవా సిరిసిల్ల జిల్లాసభ్యులు మామిడిపల్లి శ్రీనివాస్,జీవన్ రెడ్డి, సానరవీందర్,ఎం. ప్రభాకర్,కుబేర స్వామి, రెహమాన్, సాదత్ అలీ,సయ్యద్ మహబూబ్, ప్రకాష్ రావు, గోవిందరావు, అంజయ్య,గాజుల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన

**సూర్య - మానకొండూర్ :**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు. దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని దళితులు నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ గవాయిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ విజయ్ కుమార్ దళిత నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యకులు ఎల్కపల్లి పౌలు మాట్లాడుతూ డాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకలు కొమురయ్య, సమ్మయ్య, శివ ప్రసాద్,తాల్లపల్లి శంకర్, కనకం సమ్మయ్య, శ్రీను, రవి, రామగిరి సుమన్,వెంకటేశ్ మల్లయ్య ఉన్నారు.

## శృంగేరి జగద్గురు పర్యటనకు రజకులు సన్నద్ధం

**- రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము**

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణానికి విచ్చేస్తున్న శృంగేరి జగ ద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుర శేఖర భారతి స్వామికి స్వాగతం పలికేందుకు రజకులు భారీ సంఖ్యలో సిద్ధంగా ఉన్నట్లు రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము తెలిపారు. ఈ సంద ర్భంగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం కలవడం జరిగిందని పేర్కొన్నారు.

## తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.

## ఎమ్మెల్యే మెప్పుకోసం కాంగ్రెస్ నాయకుల పాట్లు

**- ఎమ్మెల్యే ప్రవర్తనతో ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు**

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు: తాళ్లపల్లి శేఖర్ గౌడ**

**సూర్య - మానకొండూర్**



ఎమ్మెల్యే మెప్పుకోసం మానకొండూరు కాంగ్రెస్ నాయకులు పాట్లు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు.మానకొండూరు పల్లెమిది చౌరస్థలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.అనంతరం శేఖర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడిన రాం లీలా గురించి మాట్లాడిన మాటలను మనుసులో పెట్టుకొని కవ్వంపల్లి సత్యనారాయణ బూతు మాటలను విలేకరుల సమక్షంలో మాట్లాడిన ఆడియో షోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులు వైరల్ చేశారన్నారు. మానకొండూర్ లో మాజీ ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దహనం చేయడం సిగ్గుచేటని అన్నారు. దానికి నిరసన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కవ్వంపల్లి దిష్టి బొమ్మ దహనం చేశామన్నారు. ఎమ్మెల్యే మెప్పు పొందడానికి కాంగ్రెస్ నాయకులు మానకొండూరులో ధర్నా చేపట్టడం విడ్డూరమని ప్రజలు ఈ వింతను చూసి ముక్కున వేలేసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రజల ఏ అవసరాలు తీర్చడానికి రోడ్డుపై నిరసన వ్యక్తం చేసారో ఎమ్మెల్యే తెలియజేయాలన్నారు. ఇలాంటి అనవసర విషయాల్లో మాజీ ఎమ్మెల్యే ను బదనాం చేయాలని చూస్తే ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరుగానీయకుండా అడ్డుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,నెల్లి మురళి, దండ బోయిన శేఖర్, పురం అనిల్, బోడ రాజశేఖర్, పిండి సందీప్,రాయికంటి కిరణ్, శ్రీనివాస్, రామస్వామి,తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 వాలీబాల్‌కు విద్యార్థుల ఎంపిక

**సూర్య సిరిసిల్ల టౌన్**

అండర్ 19 వాలీబాల్ స్టేట్ లెవె ల్ ఎంపికకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.కరీంనగర్‌లో నిర్వ హించిన అండర్ 19 వాలీబాల్ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులుకె.అక్షిత్,కె.సాయి చరణ్‌లు స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘు నందన్,కళాశాల క్రీడాల ప్రతినిధి ఈ.కనకయ్య,అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.

## నేటి బందుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నట్లు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం బీసీ సంఘాల నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. కామా రెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేసినట్లు తెలిపారు. అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడంజరిగింది.కాంగ్రెస్ కృత నిశ్చ యంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగింద న్నారు.ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారన్నారు. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలనీ కోరారు.బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లును పంపితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధితో మేం ముందుకు వెళ్తున్నామని,బిజెపి నాయకులు ఆలోచన చేయాల న్నారు. ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. మరోవైపు బీసీ సంఘా ల నేతలు రేపటి బందును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు, బీసీ సంఘం నాయకులు గోనె ఎల్లప్ప, చొక్కాల రాము, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,అన్ని కుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు.